వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

REDDY
Reddy

హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 16 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | జూన్ 2024 | వెల : రూ 10/-

గోల్కొండ చరిత్ర

"మంగలవరమ్" నుండి"గొల్ల కొండ" నుండి గోల్కొండ కోటగా రూపాంతరం చెందిన ఈ ప్రాకారం వెనుక ఒక ఆసక్తికరమయిన కథనం ఉంది. అదేమిటంటే 1143లో మానుగల్లు అనే రాళ్ళ గుట్ట పైన ఒక గొడ్లకాపరికి ఒక దేవతా విగ్రహము కనిపించింది. ఈ వార్త అప్పటి ఆ ప్రాంతమును పాలించే కాకతీయులకు చేరవేయ బడింది. వెంటనే ఆ పవిత్ర స్థలములో రాజుగారు ఒక మట్టి కట్టడమును నిర్మించారు. కాకతీయులకు, ముసునూరి కమ్మరాజులకు గోల్కొండ ఓరుగంటి సామ్రాజ్యములో ముఖ్యమైన కోట. గోల్కొండ కోట తొలుతగా 1323లో ఘియాసుద్దీన్ తుగ్లక్ కుమారుడు ఉలుఘ్ ఖాన్ వశమయ్యింది. పిదప ముసునూరి కమ్మరాజుల విప్లవముతో ఓరుగల్లుతో బాటు గోల్కొండ కూడా విముక్తము చేయబడింది. 1347లో గుల్బర్గా రాజధానిగా వెలసిన బహమనీ రాజ్యమునకు ముసునూరి కమ్మరాజులకి పెక్కు సంఘర్షణలు జరిగాయి మహమ్మద్ షా కాలములో ముసునూరి కాపయ నాయకుడు కౌలాస్ కోటను తిరిగి సాధించుటకు తన కొడుకు వినాయక దేవ్ ని పంపాడు. కాని వినాయక దేవ్ ఈ ప్రయత్నములో విఫలుడయ్యాడు 1361లో పారశీక అశ్వముల కొనుగోలు విషయములో వచ్చిన తగాదా ఫలితముగా మహమ్మద్ షా బేలం పట్టణంపై దాడి చేసి వినాయక దేవ్ ని బంధించి ఆతనిని ఘాతుకముగా వధించాడు గుల్బర్గాకు తిరిగిపోవు దారిలో మహమ్మద్ షా సైనికులను ఓరుగంటి వీరులు మట్టుబెట్టారు. సుల్తాను కూడా తీవ్రముగా గాయపడ్డాడు. ప్రతీకారముతో రగిలిన సుల్తాను పెద్ద సైన్యమును కూడగట్టి కాపయ నాయకుడుపై యుద్ధమునకు తలపడ్డాడు. ఓరుగంటికి విజయనగర సహాయము అందలేదు. కాపయ నాయకుడు ఢిల్లీ సుల్తాను సహాయము కోరాడు. తోటి మహమ్మదీయునిపై యుద్ధము చేయుటకు ఢిల్లీ సుల్తాను నిరాకరించాడు బలహీనపడిన కాపయ నాయకుడు మహమ్మద్ షాతో సంధిచేసుకున్నాడు. 300ఏనుగులు, 200 గుర్రాలు, 33 లక్షల రూప్యములతో బాటు గోల్కొండ శాశ్వతముగా వదులుకున్నాడు. గోల్కొండ కోటకు అజీమ్ హుమయూన్ అధిపతిగా చేసి షా గుల్బర్గాకు మరలాడు. ఈ విధముగా 1364లో గోల్కొండ కోట హిందువులనుండి చేజారి పోయింది. తరువాత నవాబులు పాలించారు.

1507 నుండి మొదలుకొని ఒక 62 సంవత్సరముల కాలములో గోల్కొండ కోటను కుతుబ్ షాహీ వంశస్థులు నల్లరాతి కోటగా తయారు చేశారు కోట బురుజులతో సహా ఇది 5 కి.మీ. చుట్టుకొలత కలిగి ఉంది. గోల్కొండలో కుతుబ్ షాహీ వంశస్థుల పాలన 1687లో ఔరంగజేబు విజయముతో అంతమయినది. ఆసమయములో ఔరంగజేబు కోటను నాశనంచేశాడు. గోల్కొండ కోట వజ్రాల వ్యాపారానికి ఎంతో ఖ్యాతి సంపాదించింది. ప్రపంచప్రసిద్ధమైన కోహినూరు వజ్రము, పిట్ వజ్రము, హోప్ వజ్రము, ఓర్లాఫ్ వజ్రము ఈ రాజ్యములోని పరిటాల-కొల్లూరు గనుల నుండి వచ్చాయి. గోల్కొండ గనులనుండి వచ్చిన ధనము, వజ్రాలు నిజాము చక్రవర్తులను సుసంపన్నం చేశాయి. నిజాములు మొగలు చక్రవర్తులనుండి స్వాతంత్ర్యము పొందిన తరువాత హైదరాబాదును1724 నుండి 1948లో భారత్‌లో విలీనమయ్యేంతవరకు పరిపాలించారు. నిజాం నవాబుల పరిపాలన కాలంలో 1830 సంవత్సరంలో ఈ ప్రాంతాన్ని సందర్శించిన యాత్రాచరిత్రకారుడు ఏనుగుల వీరాస్వామయ్య అప్పటి గోల్కొండ స్థితిగతుల గురించి వ్రాసుకున్నారు. వాటి ప్రకారం 1830 నాటికి గోల్కొండలో నిజాం అంతఃపుర స్త్రీలు, నైజాం మూలధనం కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉండేవారు. కోటలో విస్తరించి ప్రజలు ఇళ్ళు కట్టుకుని జీవించేవారు. ఐతే రాజధాని తరలిపోయివుండడంతో అక్కడ రాజ్యతంత్రానికి సంబంధించిన, వర్తకవాణిజ్యాలకు సంబంధించిన వ్యవహారాలు జరిగేవి కాదు.

శ్రీ తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి

Retrd.JUDGE

ప్రజా స్వేచ్ఛ తెలుగు పత్రిక ఎడిటర్

విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 16 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | జూన్ 2024 | వెల : రూ 10/-

రాహుల్ గాంధీపై గురుతర బాధ్యత

भारतीय राष्ट्री
dian Na nal C

- విపక్షనేతగా సమర్థత చాటుకోవాలి
- ప్రజల సమస్యలపై చర్చకు పట్టుబట్టాలి
- ప్రభుత్వం అప్రమత్తంగా ఉండేలా కన్నేయాలి

ప్రజా స్వేచ్ఛ-న్యూఢిల్లీ,

చాలాకాలం తరవాత పార్లమెంటులో అధికార, విపక్షం గట్టిగా ఉన్నాయి. దాదాపుగా ఇరు పక్షాల బలాబలాలు ఇంచుమించు సమానంగా ఉన్నాయనే చెప్పాలి. ఈ క్రమంలో విపక్షాలు బలంగా ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం ఉంది. లోక్‌సభలో చర్చలకు ప్రభుత్వం అవకాశం ఇవ్వడమే గాకుండా, బాధ్యతాయుంగా సమాధానం ఇవ్వగలగాలి. ఈ క్రమంలో లోక్‌సభలో విపక్ష నేతగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నియమితులయ్యారు.

-మిగతా 2 లో

नरेन्द्र मोदी, प्रधानमंत्री
पीठासीन : माननीय अध्यक्ष

లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా ఎన్నిక

- మూజువాణి ఓటుతో రెండోసారి బాధ్యతలు
- అభినందించిన ప్రధాని మోడీ, విపక్షనేత రాహుల్

ప్రజా స్వేచ్ఛ-న్యూఢిల్లీ,

లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి ఓంబిర్లా గెలుపొందారు. బుధవారం జరిగిన ఓటింగ్‌లో ఇండియా కూటమి అభ్యర్థి కె.సురేశ్‌పై ఓం బిర్లా గెలుపొందారు. మూజువాణీ ఓటుతో ఓంబిర్లా విజయం సాధించినట్లు ప్రొటెం స్పీకర్ బర్తృహరి మహతాబ్ ప్రకటించారు. ఉదయం సభ ప్రారంభం కాగానే ఎన్డీయే కూటమి తరఫున లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా పేరును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదిస్తూ సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని

-మిగతా 2 లో

కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసిన సిబిఐ

-ఢిల్లీ లిక్కర్ కేసులో మరో కీలక పరిణామం

న్యూఢిల్లీ,

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ వ్యవహారంలో మనీల్యాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ ముఖ్యమంత్రి , ఆమ్‌ఆద్మీపార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. తాజాగా,ఇదే కేసులో ే

-మిగతా 2 లో

కేంద్రమంత్రి గడ్కరీతో సిఎం రేవంత్ భేటీ

- మంత్రులతో కలసి పలు అంశాలప చర్చ
- రోడ్ ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్
- ఆర్‌ఆర్‌ఆర్ సహా అనేక ప్రాజెక్టులను క్లీయర్ చేయాలని వినతి

ప్రజా స్వేచ్ఛ-న్యూఢిల్లీ,

రీజనల్ రింగ్ రోడ్డు సహా తెలంగాణలో రోడ్డు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని సెం రేవంత్ రెడ్డి కేందరమంత్రి నితన్ గడ్కరిని కోరారు. అనేక ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని త్వరగా క్లీయర్ చేయాలని కోరారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ తో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు బుధవారం సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన ప్రధాన సమస్యలపై చర్చించారు. ఈ భేటీకి సంబంధించిన అంశాలను మీడియాకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ క్రమంలో ఆర్‌ఆర్‌ఆర్ పై తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. తెలంగాణకు కావాల్సిన రోడ్ల నెట్‌వర్క్‌కు కావాల్సిన అంశాలపై ప్రెజెంటేషన్ ఇచ్చినట్లు తెలిపారు. తెలంగాణలో రోడ్డు నెట్‌వర్క్ విస్తరణ పైన సుదీర్ఘంగా నితిన్ గడ్కరీతో

-మిగతా 2 లో

జిహెచ్‌ఎంసిలో కంటోన్మెంట్ విలీనం

- కేంద్రానికి తెలియచేసిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్,

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో సాధారణ ప్రజలు నివసించే ప్రాంతాలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్‌ఎంసీ)లో విలీనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని

-మిగతా 2 లో

మోడీతో టిడిపి ఎంపిల భేటీ

న్యూఢిల్లీ,

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని బుధవారం ఢిల్లీలో తెదేపా ఎంపీలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోదీ వారిని అప్యాయంగా పలకరించి మాట్లాడారు. రాబోయే అయిదేళ్లూ రాష్ట్రంలో, కేంద్రంలో

-మిగతా 2 లో

తెలంగాణకు నిధులు రాబట్టడమే లక్ష్యం

- రాహదారుల ప్రాజెక్టులపై గడ్కరీతో చర్చించా
- రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

ప్రజా స్వేచ్ఛ-న్యూఢిల్లీ,

కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులను సాధించడమే తమ లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. అందుకోసమే వరుసగా కేంద్రమంత్రులను కలుస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని వివిధ రహదారుల ప్రాజెక్టుల విషయమై ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో చర్చించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. జాతీయ రహదారులకు సంబంధించి గత అయిదేళ్లలో తెలంగాణకు అతి తక్కువ

-మిగతా 2 లో

గురుకులాల్లో భర్తీలు చేపట్టండి

- గాంధీభవన్ ముట్టడించిన అభ్యర్థులు
- మద్దతు ప్రకటించిన ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్,

గురుకులాల్లో ఉద్యోగాల భర్తీ డిసెండింగ్ ఆర్డర్‌లో చేపట్టాలని గురుకుల అభ్యర్థులు బుధవారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి నివాసంతో పాటు పెద్దమ్మ గుడి వద్ద భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేసారు. అక్కడ్నుంచి నాంపల్లిలోని గాంధీ భవన్‌కు చేరుకున్నారు. డిసెండింగ్ ఆర్డర్‌లో ఉద్యోగాల భర్తీ చేపట్టి, తమకు న్యాయం చేయాలని

-మిగతా 2 లో

రాహుల్‌గాంధీపై గురుతర బాధ్యత

(మొదటి తరువాయి)

ఆయనపై ఇప్పుడు గురుతర బాధ్యత ఉంది. ప్రభుత్వం సక్రమ మార్గంలో నడిచేలా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ సమర్థంగా పనిచేయాలి. ప్రభుత్వం చేసే తప్పుడు పనులను ఎత్తి చూపాలి. దశాబ్ద కాలం తర్వాత మళ్లీ లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కింది. మోదీని దీటుగా ఎదుర్కొనే సమర్థనేత రాహుల్ ఒక్కడేననే అభిప్రాయంతో ఈ నెల 9న జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) సమావేశం కూడా విపక్ష నేత విషయంలో ఏకగ్రీవంగా తీర్మానించింది. కాంగ్రెస్ అగ్రనేతల ఒత్తిడితో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉండేందుకు రాహుల్ తన ఆమోదాన్ని ప్రకటించారు. ఆ వెంటనే కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ(సీపీపీ) చైర్‌పర్సన్ సోనియాగాంధీ ప్రొటెం స్పీకర్ భర్తృహరికి రాహుల్‌ను తమ పార్టీ తరఫున ప్రధాన ప్రతిపక్ష నేతగా పేర్కొంటూ లేఖ రాశారు. గడిచిన పదేళ్లుగా లోక్‌సభలో విపక్ష నేత హోదా ఖాళీగా ఉంది. ఏదైనా పార్టీ లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష హోదాను పొందాలంటే.. మొత్తం సీట్లలో 10 శాతం స్థానాల్లో గెలిచి ఉండాలి. ప్రస్తుతం లోక్‌సభలో 543 సీట్లున్నాయి. అంటే.. ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కాలంటే 54 సీట్లు తప్పనిసరి. 2014 సార్వత్రిక ఎన్నికల్లో మోదీ ప్రభంజనంతో.. కాంగ్రెస్ 44 సీట్లతో సరిపెట్టుకుంది. 2019లో కూడా కాంగ్రెస్ పార్టీ 52 స్థానాలను దక్కించుకోగా.. ప్రధాన ప్రతిపక్ష హోదాకు రెండు సీట్లు తక్కువ య్యాయి. ఈ సారి 99 మంది ఎంపీలుండడంతో.. కాంగ్రెస్ ప్రతిపక్ష హోదాను దక్కించుకుంది. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేతకు ప్రత్యేక సభాహక్కులుంటాయి. లోక్‌సభలో సభ్యులకు సీట్లు, గదుల కేటాయింపులు, అధికారిక పత్రాల సరఫరా, పార్లమెంటరీ కమిటీల నియామకం, సభ రోజువారీ కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషిస్తారు. సీబీఐ చీఫ్, చీఫ్ విజిలెన్స్ కమిషనర్, కేంద్ర సమాచార హక్కు కమిషనర్, ఎన్నికల ప్రధాన కమిషనర్, ఇతర కమిషనర్ల నియామకానికి సంబంధించిన ప్యానెళ్లలోనూ ప్రధాన ప్రతిపక్ష నేత సభ్యుడిగా ఉంటారు. వీటితోపాటు.. లోక్‌సభలో ప్రజల గళాన్ని వినిపించే అవకాశం విపక్ష నేతకు ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో సభలో అనేక అంశాలను చర్చించేందుకు ఎజెండాను సెట్ చేసే అవకావం కూడా వస్తుంది. అనేక అంవాలపై చర్చను ఇప్పుడు రాహుల్ చేపట్టాల్సి ఉంటుంది. అలాగే ప్రభుత్వం కూడా ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్మడం మానుకోవాలి. సంస్థలను బలోపేతం చేస్తూ..నిరుద్యోగ సమస్యలను పరిష్కరించగలగాలి. ఉచిత పథకాల పేరుతో వేలకోట్ల వృధాను అడ్డుకోవాలి. ఉచిత పథకాలపై దేశవ్యాప్త చర్చసాగాలి. అలాగే ఉచితాలతో మన ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులను కట్టడి చేయాలి. విద్వేషాగ్నులు పెచ్చరిల్లేలా విదేశీ గడ్డపై నుంచి వస్తున్న సవాళ్లను ఎదుర్కొనే క్రమంలో ప్రజలు, ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వానికి అండగా నిలవాలి. విపక్షాలు ఇక కాశ్మీర్‌పై విమర్శలు కట్టిపెట్టాలి. కలసికట్టుగా ముందుకు సాగాలి. ఆనాటి పాలకుల దూరదృష్టి లోపం కారణంగా మనకు వారసత్వంగా వచ్చిన సకల అవలక్షణాలు ప్రజలను ఇంకా దరిద్రంలోనే ముంచెత్తుతున్న వేళ పాలకులు గతాన్ని నెమరేసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ఇంతకాలం ఎక్కడ లోపం ఉందో గుర్తించి అవలోకనం చేసుకోవాలి. జోడో యాత్రల సందర్భంగా రాహుల్ అనేక వర్గాలను కలిశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కూడా నిరుద్యోగిత, ధరల పెరుగుదల, మహిళా సమానత్వం, సామాజిక న్యాయంపై హామీలు ఇచ్చింది. ఈ అంశాలపై పార్లమెంట్‌లో గళమెత్తాల్సిన అవరముంది. అది ప్రతిపక్షనేతగా రాహుల్ తన సామర్థ్యాన్ని ప్రదర్శించాలి.

లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా ఎన్నిక

(మొదటి తరువాయి)

రాజ్‌నాథ్ సింగ్ సహా మంత్రులు, ఎన్డీయే ఎంపీలు బలపరిచారు. మరోవైపు ఇండియా కూటమి తరపున కె.సురేశ్ పేరును శివసేన (యుబిటి) ఎంపీ అరవింద్ సావంత్ తీర్మానం చేశారు. దీన్ని పలువురు విపక్ష ఎంపీలు బలపర్చారు. అనంతరం స్పీకర్ పదవికి ఎన్నిక చేపట్టారు. మూజువాణీ ఓటుతో చేపట్టిన ఈ ఎన్నిక ప్రక్రియలో ఓం బిర్లా విజేతగా నిలిచారు. స్పీకర్‌గా ఎన్నికైన ఓంబిర్లాకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అభినందనలు తెలిపారు. అనంతరం ఓంబిర్లాను మోదీ, రాహుల్, కిరణ్ రిజుజు సాదరంగా సభాపతి స్థానం వద్దకు తీసుకెళ్లి స్పీకర్ కుర్చీలో కూర్చోబెట్టారు. స్పీకర్ పదవికి ఈ సారి ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. స్పీకర్ ఎన్నికను ఏకగ్రీవం చేసేందుకు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కారు ప్రతిపక్షాలతో జరిపిన చర్చలు ఫలించలేదు. డిప్యూటీ స్పీకర్ పదవిని ఇవ్వాలన్న షరతుకు ప్రభుత్వం అంగీకరించకపోవడంతో స్పీకర్ స్థానానికి విపక్ష ఇండియా కూటమి అభ్యర్థిని నిలిపింది. ఇండియా కూటమి తరపున సీనియర్ ఎంపీ కొడికున్నిల్ సురేశ్ బరిలో నిలిచారు. దీంతో గత 50 ఏండ్లలో తొలిసారిగా, స్వతంత్ర భారత చరిత్రలో మూడోసారి లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక జరిగింది. ఈ క్రమంలో 18వ లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి బీజేపీ ఎంపీ ఓం బిర్లా ఎన్నికయ్యారు. వరుసగా రెండోసారి లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికై చరిత్ర సృష్టించారు. బుధవారం లోక్‌సభలో జరిగిన ఎన్నిక ప్రక్రియలో ఇండియా కూటమి అభ్యర్థిపై మూజువాణి ఓటుతో విజయం సాధించారు. ఓం బిర్లా కోటా-బుండి లోక్‌సభ స్థానం నుంచి మూడోసారి ఎంపీగా ఎన్నికయ్యారు. 2019లో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని మోదీ 2.0 ప్రభుత్వంలో లోక్‌సభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈసారి కూడా ఉన్‌డిఏ ఆయనను లోక్‌సభ స్పీకర్ అభ్యర్థిగా ప్రకటించింది. ఇతర పార్టీలు కూడా బయటి నుండి ఓం బిర్లాకు మద్దతు పలికారు. దీంతో ఓం బిర్లా రెండవసారి లోక్‌సభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఓం బిర్లా వరుసగా రెండు పర్యాయాలు లోక్‌సభ స్పీకర్‌గా పనిచేసిన రాజస్థాన్‌కు చెందిన బలరాం జాఖర్‌తో సమానంగా నిలిచి చరిత్ర సృష్టించారు. ఇప్పటి వరకు లోక్‌సభ స్పీకర్‌గా వరుసగా రెండుసార్లు ఎన్నికై తన పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న ఏకైక లోక్‌సభ స్పీకర్‌గా బలరాం జాఖర్ నిలిచారు. తెలుగు వారైన నీలం సంజీవరెడ్డి, జిఎంసి బాలయోగి వంటి అనుభవజ్ఞులైన నాయకులు, సంగ్మా కూడా రెండుసార్లు లోక్‌సభ స్పీకర్ అయినప్పటికీ 5 సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేయలేకపోయారు. బలరామ్ జాఖర్ 1980 నుండి 1985 వరకు తిరిగి 1985 నుండి 1989 వరకు తన రెండు పర్యాయల పదవీకాలాన్ని పూర్తి చేశారు. ఇక రెండు పర్యాయాలు లోక్‌సభ చేసిన వారిలో ఎం.ఏ. అయ్యంగార్ ప్రథముడు. స్వాతంత్ర భారత దేశంలో మొట్ట మొదటి లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ అయిన అయ్యంగార్, మార్చి 8, 1956 నుండి మే 10, 1957 వరకు స్పీకర్‌గా పనిచేశారు. ఆపై మళ్లీ మే 11, 1957 నుండి ఏప్రిల్ 16, 1962 వరకు ఎన్నికయ్యారు. లోక్‌సభ తొలి స్పీకర్ గణెళిష్ వాసుదేవ్ మావలంకర్ మరణం తర్వాత అయ్యంగార్ తొలిసారి స్పీకర్ అయ్యారు.

తెలంగాణకు నిధులు రాబట్టడమే లక్ష్యం

(మొదటి తరువాయి)

నిధులు వచ్చాయి. భూసమీకరణ, ఇతర అంశాలను అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. దాంతో పనులు ఆగిపోయాయి. 2016లో ప్రకటించిన రీజినల్ రింగ్‌రోడ్డును మరిచిపోతే మా ప్రభుత్వం వచ్చిన తరువాత కదలిక తీసుకొచ్చాం. యుటిలిటీ ఛార్జీలను భరిస్తామని చెప్పాం. కేంద్రమంత్రి గడ్కరీ స్పందించి తామే భరిస్తామని భరోసా ఇచ్చారు. 50-50 షేరింగ్‌లో భూసమీకరణ ప్రారంభించాలని తాజా సమావేశంలో నిర్ణయించామని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలకు ఉపయోగకరమైన 6 లేన్ గురించి కూడా చర్చించాం. రెండేళ్లలోపే విజయవాడ-హైదరాబాద్ మార్గాన్ని రూ.4వేల కోట్ల బ్జడెట్‌తో పూర్తి చేయనున్నామని, ఏపీ విభజన చట్టం ప్రకారం గ్రీన్‌ఫీల్డ్ హైవేకు రూపకల్పన చేస్తున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారు. అన్ని వినతులపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. తెలంగాణకు రావాల్సిన నిధులన్నీ సాధించడమే మా లక్ష్యం. జవాబుదారీతనంగా పని చేయడం మాకు తెలుసు కాబట్టే ఇంత మంది మంత్రులం దిల్లీకి వచ్చి మాట్లాడుతున్నాం. ఉప్పల్-ఘట్‌కేసర్ రహదారి విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్న నేపథ్యంలో వాటిని త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం' అని కోమటిరెడ్డి తెలిపారు.

గురుకులాల్లో భర్తీలు చేపట్టం

(మొదటి తరువాయి)

గాంధీభవన్ గేటు వద్ద నిరసనకు దిగారు. వి వాంట్ జస్టిస్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. గాంధీ భవన్‌ను ముట్టడించి నిరసన వ్యక్తం చేస్తున్న గురుకుల అభ్యర్థులను పోలీసులు అరెస్టు చేసి వివిధ పోలీసు స్టేషన్లకు తరలించారు. గురుకుల అభ్యర్థుల నిరసనకు ఎమ్మెల్యే హరీష్ రావు మద్దతు ప్రకటించారు. అభ్యర్థుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. రాజకీయాలే పరమావధిగా నడుస్తున్న సోకాల్డ్ ప్రజా ప్రభుత్వానికి గురుకుల టీచర్ పోస్టుల అభ్యర్థుల బాధలు కనిపించకపోవడం బాధాకరం అని హరీశ్‌రావు అన్నారు. మంత్రులు, అధికారులను కలిసి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, సీఎం ఇంటి ముందు మోకాళ్ళ మీద నిలబడి ఎన్నిసార్లు అభ్యర్థించినా అభ్యర్థుల మొర అలకించకపోవడం శోచనీయమని హరీశ్‌రావు పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు అత్యున్నత, నాణ్యమైన రెసిడెన్షియల్‌తో కూడిన విద్యను పూర్తి ఉచితంగా అందించే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో గురుకులాలు ఏర్పాటు చేసింది అని మాజీ మంత్రి గుర్తు చేశారు. రాజకీయాలే పరమావధిగా నడుస్తున్న సోకాల్డ్ ప్రజా ప్రభుత్వానికి గురుకుల టీచర్ పోస్టుల అభ్యర్థుల బాధలు కనిపించకపోవడం బాధాకరం అని హరీశ్‌రావు అన్నారు. మంత్రులు, అధికారులను కలిసి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, సీఎం ఇంటి ముందు మోకాళ్ళ మీద నిలబడి ఎన్నిసార్లు అభ్యర్థించినా అభ్యర్థుల మొర అలకించకపోవడం శోచనీయమని హరీశ్‌రావు పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు అత్యున్నత, నాణ్యమైన రెసిడెన్షియల్‌తో కూడిన విద్యను పూర్తి ఉచితంగా అందించే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో గురుకులాలు ఏర్పాటు చేసింది అని మాజీ మంత్రి గుర్తు చేశారు. గురుకులాల్లో టీచర్ల కొరత లేకుండా చేసి, విద్యాప్రమాణాలు మరింత పెంచేందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో 9210 టీచర్ పోస్టుల భర్తీకి గత బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నిరుద్యోగులకు నష్టం జరగకుండా ఉండాలని, ఒక్క పోస్ట్ కూడా మిగిలిపోవద్దనే లక్ష్యంతో ఉన్నత హోదా పోస్టుల నుండి ప్రారంభించి కింది స్థాయి పోస్టుల వరకు ఫలితాలు వెల్లడించి భర్తీ చేయాలని నిర్ణయించింది. అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందుకు భిన్నంగా వ్యవహరించడం వల్ల ఒకే అభ్యర్థికి ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగాలు రావడం

కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసిన సిబిఐ

(మొదటి తరువాయి)

సిబిఐ అరెస్ట్ చేసింది.ఆయన అరెస్ట్‌కు కోర్టు బుధవారం అనుమతించడం తో రౌస్ అవెన్యూ కోర్టు లోనే సీబీఐ అదుపు లోకి తీసుకుంది. అనంతరం న్యాయమూర్తి అమితాబ్ రావత్ ఎదుట హాజరుపరిచిన అధికారులు ఐదు రోజుల కస్టడీకి కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఇదే కేసులో ట్రయల్ కోర్టు గత గురువారం కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేయగా, దీనిపై ఈడీ హైకోర్టును ఆశ్రయించింది. దిగువ న్యాయస్థానం తమ వాదనలకు తగినంత సమయం ఇవ్వలేదని ఆరోపించింది. దీంతో ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టు స్టే విధించింది. ఈడీ సమర్పించిన ఆధారాలను ట్రయల్ కోర్టు పరిగణనలోకి తీసుకోవడంలో విఫలమైందని, బెయిల్ మంజూరులో నిర్ణయం తీసుకునేటప్పుడు సమగ్ర పరిశీలన చేయలేదని ఆక్షేపించింది. ఈ నేపథ్యంలో హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ సర్వోన్నత న్యాయస్థానంలో కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. అయితే హైకోర్టు నిర్ణయం వెలువడిన తరువాత దీనిపై విచారణ చేపడతామని స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు వెలువడడంతో బుధవారం దీనిపై విచారణ చేపట్టింది.అయితే ఈ పిటిషన్‌ను తాజాగా కేజ్రీవాల్ తరఫున న్యాయవాదులు వెనక్కు తీసుకున్నారు. పిటిషన్ ఉపసంహరించుకుంటామని కేజ్రీవాల్ కోరగా, అందుకు జస్టిస్ మనోజ్‌మిశ్రా, జస్టిస్ ఎస్వీఎస్ భట్టిల ద్విసభ్య ధర్మాసనం అనుమతించింది.

కేంద్రమంత్రి గడ్కరీతో సిఎం రేవంత్ భేటీ

(మొదటి తరువాయి)

చర్చించామని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టే అంశంపై చర్చించామన్నారు. విజయవాడ రోడ్డును ఆరు లైన్లుగా మారుస్తామని ప్రకటించారు. హైదరాబాద్ కల్వకుర్తి రోడ్డుపై చర్చించామన్నారు. వారం రోజుల్లో అన్ని శాఖలతో కలిపి మరో సమావేశం పెడతామని తెలిపారు. అన్ని శాఖల నుంచి ఒకేసారి క్లియరెన్స్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ÷ఖజనల్ రింగ్ రోడ్డుపై లోతుగా చర్చించామని.. వారు దానికి అంగీకరించారని వివరించారు. విజయవాడ - హైదరాబాద్ రోడ్డుకు టెండర్లను పిలిచేందుకు అంగీకరించారని చెప్పారు. హైదరాబాద్ - కల్వకుర్తి రోడ్లు, ఇతర రోడ్లపై చర్చ జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కావాల్సిన అన్ని సహాయక సదుపాయాలు కలిపిస్తామని నితిన్ గడ్కారీకి చెప్పామని అన్నారు. వారం రోజుల్లో హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో అన్నిశాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తున్న నితిన్ గడ్కారీకి ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ధన్యవాదాలు తెలిపారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో పలు విషయాలపై చర్చించామని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రోడ్లు, భూ సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వం పరిష్కరించలేదని మండిపడ్డారు. హైదరాబాద్, అమరావతి రెండు రాజధానుల మధ్య ఆరు లైన్ల రోడ్డు నిర్మిస్తున్నామని ... రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. అలాగే ఎక్స్‌ప్రెస్‌వే కూడా నిర్మిస్తామని చెప్పారు. శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తామన్నారు. ఎన్నికలు అయిపోయాయి, రాజకీయాలు పక్కనపెట్టి అభివృద్ధి కోసం పని చేస్తామని స్పష్టం చేశారు. చాలా రోడ్ల సమస్యలపైన ఈరోజు క్లారిటీ వచ్చిందన్నారు. ఉప్పల్ ఘట్‌కేసర్ ఫ్లై ఓవర్‌ను ఏడాదిన్నరలో పూర్తి చేస్తామని వివరించారు. తెలంగాణ అభివృద్ధి మాత్రమే ముఖ్యమని.. తమ మధ్య ఎలాంటి రాజకీయాలు లేవని, అందరం బాగానే ఉన్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.ດ

జిహెచ్ఎంసిలో కంటోన్మెంట్ విలీనం

(మొదటి తరువాయి)

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశారు. కంటోన్మెంట్ బోర్డుల పరిధిలోని ప్రాంతాలను మున్సిపాలిటీల్లో విలీనం చేసే అంశంపై కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి ఎ.గిరిధర్ న్యూఢిల్లీ నుంచి వివిధ రాష్ట్రాల ఉన్నతాధికారులతో మంగళవారం వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పాల్గొన్న సీఎస్ శాంతికుమారి రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని కేంద్ర మంత్రికి తెలియజేశారు. బ్రిటిష్ పాలన నుంచి దేశంలో కొనసాగుతున్న కంటోన్మెంట్ బోర్డులను రద్దు చేయాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉందని కేంద్ర మంత్రి గిరిధర్‌ఈ సందర్భంగా తెలిపారు. అందువల్ల విలీన ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్రాలను కోరారు. ఇందుకు స్పందించిన సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ.. కేంద్ర ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమ్మతి తెలిపిందని వివరించారు. కంటోన్మెంట్ పరిధి నుంచి సాధారణ ప్రజలు నివసించే ప్రాంతాలు(సివిల్ ఏరియా) తొలగింపు విధివిధానాల ఖరారుకు కేంద్రం ఏర్పాటుచేసిన కమిటీ రాష్ట్ర ప్రభుత్వంతో ఇంకా చర్చించలేదని తెలిపారు. విలీన ప్రక్రియను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో కలిసి పని చేస్తున్నదని చెప్పారు. మున్సిపల్‌శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, మున్సిపల్, కంటోన్మెంట్ బోర్డు అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

మోడీతో టిడిపి ఎంపిల భేటీ

(మొదటి తరువాయి)

తెదేపా, భాజపా కలిసి పని చేస్తాయని చెప్పారు. నా మిత్రుడు చంద్రబాబు నేతృత్వంలో కలిసి పని చేస్తామని ప్రధాని అన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు మోదీ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు, బైరెడ్డి శబరి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ప్రధానిని కలిసిన వారిలో ఉన్నారు.

యువత యాంటీ డ్రగ్స్ వారియర్ గా నిలవాలి

-నవ సమాజ నిర్మణంలో భాగస్వామ్యం కావాలి

-ఖమ్మం సీపీ సునీల్ దత్

ప్రజా స్వేచ్ఛ-జిల్లా బ్యూరో ఖమ్మం : యువత యాంటీ డ్రగ్ వారియర్ గా నిలిచి భవిష్యత్ నవ సమాజ నిర్మణంలో భాగస్వామ్యం కావాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.పోలీస్, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం - అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కారించుకొని సర్దార్ పటేల్ స్టేడియం నుంచి లకారం ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన ర్యాలీ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, మత్తు అనే మహమ్మారి నుంచి కాపాడేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం అన్నింటికంటే భయంకరమైన వ్యాధని అది చాప కింద నీరులా వ్యాపి చెందకుండా ముందస్తు అప్రమత్తం చాల కీలకమైనది అన్నారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని పెర్కొన్నారు.మత్తు పదార్థాల రవాణా, సరఫరా వినియోగాన్ని నిర్మూలించి తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేసి అమలు చేస్తుందని, రాష్ట్ర యాంటి నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో గంజాయి వినియోగంతో జరిగే అనర్థాలపై వివిధ శాఖల సమన్వయంతో పోలీసుశాఖ ప్రజల్లో అవగాహన కల్పిస్తుందని తెలిపారు. గంజాయి విక్రయాలకు పాల్పడితే టోల్ ఫ్రీ నంబర్ 8712671111 ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచుతామని అన్నారు. గడచిన ఆరేళ్ళలో 204 కేసుల్లో 265 మందిని అరెస్ట్ చేసి 11 కోట్ల విలువ చేసే 9008 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో గంజాయి మత్తుకు అలవాటు పడిన 165 మందికి సైకాలజీస్ట్ ద్వారా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.మాదకద్రవ్యాల ఉచ్చులో పడకుండా మానవాళిని రక్షించేందుకు, మాదకద్రవ్యాల వాడకం లేని సమాజాన్ని సృష్టించేందుకు తమవంతు సహకారం అందించేందుకు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని వైరా,కల్లూరు, ఖమ్మం రూరల్ డివిజన్ ఏసీపీ అధికారులు, అన్ని మండల పోలీస్ స్టేషన్లలో ఎస్ హెచ్ వోలు ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా యువతను, విద్యార్థులను, స్థానిక పౌరులను చైతన్య పరుస్తూ.. అవగాహన ర్యాలీ లు నిర్వహించారు. వారం రోజుల పాటు వివిధ పాఠశాలు, కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.రామ్ గోపాల్ రెడ్డి , అడిషనల్ డీసీపీ ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్, ఏసీపీ రమణమూర్తి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, సిఐలు భాను ప్రకాశ్ ,శ్రీహరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో త్వరలో నాలుగు ఫ్లైఓవర్స్ నిర్మాణం

-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి -బిఎల్ఆర్

ప్రజా స్వేచ్ఛ-/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్.గత కొన్ని నెలలుగా ఎంతో కృషి చేస్తూ అధికారులకు సూచనలు చేస్తూ ఉన్నారు.. ఈ విషయమై మినిస్టర్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కలిసి తెలియజేయడంతో వారు సానుకూలంగా స్పందించి , మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రమాదాలు జరుగు నాలుగు ప్రమాదకరమైన జంక్షన్స్ గుర్తించి.. బుధవారం ఈ ఎన్ సి తో, ఎన్ఎఐ అధికారులు, ఆర్డీవో, డిఎస్పీ, ఎంఆర్ఓ, మున్సిపల్ కమిషనర్ మరియు ఇతర ఉన్నత ఆధికారులతో కలిసి ఫ్లైఓవర్ నిర్మాణం చేసే ప్రదేశాలు పరిశీలించడం జరిగింది.. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ వేములపల్లి క్యాంప్ నందు ప్రజలు రోడ్డు దాటేందుకు ఇబ్బంది పడుతూ ప్రమాదాలు జరుగుతున్నాయి అని గుర్తించి అక్కడ అండర్ గ్రౌండ్ పాసేజ్ నిర్మాణం చేయాలని నిర్ణయించాము అలాగే మిర్యాలగూడ పట్టణంలోని ప్రవేశించే ప్రధాన రహదారి అయిన వై జంక్షన్ వద్ద మరియు నదిపాడు బైపాస్, చింతపల్లి బైపాస్, మరియు ఈదులగూడ బైపాస్ ల వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలని నిర్ణయించడం జరిగింది.. మేము కోరిన వెంటనే స్పందించిన మినిస్టర్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. అలాగే అతిత్వరలోనే ఈ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.... అలాగే హైవే పరిధిలో ఉన్న ప్రతీ చోట సర్వీస్ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణాలు కూడా చేస్తున్నట్టుగా తెలియజేశారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు...

16వ సారి రక్తదానం చేసిన మునిగాల రాంప్రసాద్

ప్రజా స్వేచ్ఛ-/వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా , రంగంపేటకు చెందిన క్రీ.శే మునిగాల యేషెందెర్ మునిగాల లక్ష్మి దంపతుల కుమారుడు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ కీలక సభ్యుడు , వరంగల్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ బాయ్స్ కళాశాలలో ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న " మునిగాల రాంప్రసాద్" తాను ఎంతగానో అభిమానించే "ఆరేపల్లి బిక్షపతి పుట్టినరోజు" సందర్భంగా వరంగల్ ఎంజిఎం హాస్పిటల్ లో 16వ సారి రక్తదానం చేయడం జరిగింది. తాను రక్తదానం చేయడంతో పాటు ఎంతో మందించే రక్తదానం చేయడంతో పాటు అనేక అనాధ,వృద్ధాశ్రమంలో నిరుపేద పిల్లల చదువు కోసం తనతోపాటు దాతల సహకారంతో అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అనేక సామాజిక సేవా కార్యక్రమలు నిర్వహించిన మునిగాల రాంప్రసాద్ ను యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్,అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా, పులి కిరణ్ కుమార్ లు అభినందించడం జరిగింది.

మృతురాలు గోలి నర్సమ్మ కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించిన కేదారి గౌడ్

ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని బంటు గూడెంలో మరణించిన గోలి నర్సమ్మ కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ 50 కేజీల బియ్యం ఇవ్వడమైనది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిత్రులు మహేందర్ గౌడ్, నరసింహులు, అవినాష్, స్వామి, చింటూ, మహేష్, బిక్షపతి, నరేష్, రామచంద్రయ్య, నాగరాజు, వినయ్, నవీన్, కనకయ్య, గణేష్, ప్రశాంత్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మిర్యాలగూడని డ్రగ్స్, గంజాయి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

AWARENESS RALLY AGAINST DRUG ABUSE
6 JUNE 202
ERNATIO
AGAI
G AB
ILLI
AFFICK
MIRY

తెలంగాణ ప్రభుత్వము - ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ
గంజాయి వద్దు... ఆరోగ్యం ముద్దు
SAY NO TO DRUGS
ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ - మిర్యాలగూడ
AWARENESS RALL
DRUG

ప్రజా స్వేచ్ఛ-/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ పట్టణంలో మిర్యాలగూడ పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ నిర్మూలన ర్యాలిని జెండా ఊపి ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్ పట్టణంలోని 2 టౌన్ స్టేషన్ వరకు ర్యాలీ లో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఏర్పాటు చేసేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.. అలాగే మన మిర్యాలగూడ నియోజకవర్గంలో గత కొద్ది సంవత్సరాలుగా గంజాయి, డ్రగ్స్ లాంటి మారక ద్రవ్యల వ్యసనాలకు ఎంతో మంది యువత బానిసలుగా మారి వారి జీతంతో పాటు వారి కుటుంబ సభ్యుల జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారు .. కానీ ఇకపై అలాంటి పరిస్థితి ముందు ముందు ఉండకుండా మిర్యాలగూడ నియోజకవర్గం గంజాయి, డ్రగ్స్ రహిత నియోజకవర్గంగా తీర్చి దిద్దాలని మేము బలంగా నిర్ణయించుకున్నాం ... గంజాయి, డ్రగ్స్ నీ పూర్తిగా నిర్మూలన చేసేందుకు పోలీస్ సిబ్బంది కూడా సీక్రెట్ సెర్చింగ్ చేస్తూ దాదాపు ఈ రెండు నెలల లోనే ఎంతో మంది డ్రగ్స్, గంజాయి వ్యాపారం చేసే వారిని మరియు సేవించే వారిని పట్టుకోవడం జరిగింది.. పోలీస్ అధికారుల కృషికి వారిని అభినందిస్తున్నాము .. ఇదే విధంగా పనిచేస్తూ డ్రగ్స్, గంజాయిని పూర్తిగా నిర్మూలన చేయాలని పోలీస్ అధికారులను కోరారు.. అలాగే ముఖ్యంగా ఈ మారకద్రవ్యాల వ్యసనాలకు బానిసలు అవుతున్న యువకుల తల్లి తండ్రులు కూడా బాధ్యతగా వ్యవహరిస్తూ వారి పిల్లల అలవాట్లపై శ్రద్ధ వహిస్తూ వారిని ఒక దారిలో పెట్టాల్సిన అవసరం చాలా ఉంది.. అలాగే ఈ గంజాయి, డ్రగ్స్ సేవించే వారి, వ్యాపారం చేసే వారి వివరాలు ఎవరికి తెలిసినా వెంటనే పోలీస్ వారికి ఇన్ఫర్మేషన్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాము అని అన్నారు.. అదేవిధంగా లిప్రతీ పాఠశాలలో, కాలేజీలో ఉదయం ప్రార్థన సమయంలో ఈ మారక ద్రవ్యాల నిర్మూలనపై కొద్దిసేపు పిల్లలకు అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

మృతురాలి కుటుంబానికి బియ్యం అందించిన ఎరుకల వెంకటేష్ గౌడ్

ప్రజా స్వేచ్ఛ-ఆలేరు ఆర్సీ 26 : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందినటువంటి ద్యానబోయిన లక్ష్మి గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి కీర్తి శేషులు కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారుడు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాజీ ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ 50 కిలోల బియ్యాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉస్తేపు బాలరాజు,ధ్యాన బోయిన బొందయ్య, ధ్యాన బోయిన వెంకటేష్,ధ్యాన బోయిన మల్లేశం, మరియు మృతురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కోతుల బెడదతో తుక్కుతుక్కైన షేడ్ నెట్

ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ 26 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ వెనకాల ఉన్న గ్రామ పంచాయతీ ఉపాధి హామీ నర్సరీలోని మొక్కలపైన ఏర్పాటు చేసిన(నీడ కోసం)షేడ్ నెట్ ను కోతులు తుక్కుతక్కుగా ద్వంసం చేసాయి.వనసేవకురాలు అదలించినను ఆమెను భయభ్రాంతులకు గురిచేయడం వలన ఆమె అదిలించ లేకుండా పోవడంతో షేడునెట్ పూర్తిగా ద్వంసమైందీ.కోతుల బెడదలేకుండా చేయాలంటున్న గ్రామస్తులు.

మిర్యాలగూడ వాసి కి దక్కిన సేవా రత్న నేషనల్ అవార్డు 2024

ప్రజా స్వేచ్ఛ- /మిర్యాలగూడ ప్రతినిధి

ఎన్ వి ఎన్ బ్రహ్మాచారి 20 సంవత్సరాలుగా ఎలక్ట్రీషన్ వృత్తి నే నమ్ముకుంటూ,ఆపద అంటే అర నిమిషం కూడా లేట్ చేయకుండా వచ్చే వ్యక్తి,తన దైన ముద్రను వేసుకుంటూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ,ఎలక్ట్రిషన్ వృత్తి లో ఉంటూ అందరినీ తన అన్నదమ్ముల్లు,తోటి స్నేహితుల భావించి 20 సంవత్సరాల నుండి ఎనలేని సేవలు చేస్తూ,సేవే తన ఊపిరిగా భావించే మనసున్న వ్యక్తి నారా బత్తుల వెంకట నాగ బ్రహ్మాచారి కి తను చేసిన సేవలను గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ కమ్యూనిటీ ఆఫ్ ఇండియా వారు..సేవ రత్న నేషనల్ అవార్డ్స్ 2024 అవార్డు ను మంగళవారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం,బాగ్ లింగంపల్లి ల్లో జరిగిన సేవారత్న నేషనల్ అవార్డు 2024లో అవార్డు కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన సేవా తత్పరుడు ఎన్.వి.ఎన్ బ్రహ్మాచారి కి,బి.ఎస్.ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం గౌతమ్,రాష్ట్ర కమిటీ సభ్యులు చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అవార్డును అందజేశారు.

ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజా స్వేచ్ఛ-,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీనీ బుధవారం రోజు ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు కదారు నరసింహారెడ్డి(దిశ)బీ గౌరవ సలహాదారులు పోచం కన్నయ్య (సామాన్యుడు)బీ అధ్యక్షులుమోత్కూరు ప్రదీప్ శర్మ (మన తెలంగాణ)బీ ప్రధాన కార్యదర్శి పంగ నర్సింగరావు(టివి5)బీ ఉపాధ్యక్షులు ఆకవరం శ్రీనివాసులుచారి (ప్రజా పక్షం), కాపర్తి సైమన్ (ఐ న్యూస్) కోశాధికారి గుండు ప్రసాద్ (బిగ్ టివి)బీ సహాయ కార్యదర్శి గంట శ్రీనివాస్ రెడ్డి , (శనార్తి తెలంగాణ), ఈదునూరి కృష్ణ (టి న్యూస్)బీ ప్రచార కార్యదర్శులు మాశెట్టి వెంకన్న(సూర్య)బీ కమిటీ సభ్యులుగా చేపూరి అనిల్ ,కూరేళ్ల వెంకట్, ఎండి షాకీర్, వారాల రాథేష్, బొడిగె శ్రీహరి, కూరెళ్ళ విష్ణు, అవిశెట్టి యాదగిరి, గాదెనబోయిన నాగరాజు, బిల్లపాటి మహేందర్ రెడ్డి , సూరారం నరసింహ, మోత్కూర్ రమేష్, నర్రె సురేష్ , ముషం శ్రీను, వారాల నరేష్, గోపాల్ దాస్ సాయి, బిల్లపాటి గోవర్ధన్ రెడ్డి, బోయిన వెంకన్న, జిట్ట రాములు, కూరేళ్ల రాజశేఖర్, కమిటీని ఏకగ్రీవంగా ఈ నూతన కమీటీనీ ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క సభ్యుడికి ధన్యవాదాలు తెలిపారు.

-మోత్కూరి ప్రదీప్ శర్మ అధ్యక్షుడు

-పంగ నర్సింహా రావు ప్రధాన కార్యదర్శి

మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

International Day Against Drug Abuse & Illicit Trafficking
Walkathon
Legal Awareness Programme

-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా..
-అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం,
-అక్రమ రవాణా వ్యతిరేకంగా దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి రవీందర్ లతో కలిసి ర్యాలీను ప్రారంభించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా.

వరంగల్ జిల్లా బ్యూరో ప్రజా స్వేచ్ఛ-

మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పిలుపునిచ్చారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేకంగా దినోత్సవం పురస్కరించుకుని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆర్టీవో కార్యాలయం వద్ద గల జ్యోతి భా పూలే తెలంగాణ బిసి బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల నుండి వరంగల్ మాంనూర్ గ్రామం వరకు నిర్వహించిన ర్యాలీను అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి రవీందర్ లతో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా డ్రగ్ దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా సైనికుల్లా పోరాడతామని ఉద్యోగులు, ప్రజలు, యువకులు, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం జ్యోతి భా పూలే తెలంగాణ బిసి బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల ఆవరణలో " సాక్ష్యం స్పష్టంగా ఉంది... నివారణ పెట్టుబడి" అనే అంశం పై ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి చెడు అలవాట్లకు, ఆలోచనలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాలు ఆరోగ్యం పై ప్రభావం చూపించి, మనిషి ఆలోచన శక్తిని నాశనం చేసస్తాయని, ఆ ప్రభావంలో మనిషి విచక్షణ కోల్పోయి పలు నేరాలకు, అసాంఘిక కార్యకలాపాలకు కారణమవుతారని తెలిపారు.

విద్యార్థి దశ నుంచే ఏ ఆశయంతో నైతే మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల వర్గాలను ఉన్నత స్థాయిలో నిలపాలని ఆశించారో, ఆ విధంగా చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. విద్యార్థి దశ నుంచే మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కలిగి ఉండి సమాజంలో కూడా చైతన్యం కల్పించాలని కోరారు.ఆయుస్సును హరించే ఇటువంటి దురలవాట్లకు దూరంగా ఉంటూ, మాదకద్రవ్య రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల జోలికి పోకుండా చదువుపై దృష్టిసారించి తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చాలని కలెక్టర్ కోరారు.అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ..దేశ భవిష్యత్తు నిర్ణయించేది విద్యార్థులేయని, ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా అడుగులేస్తూ ముందుకు సాగాలన్నారు.ఎవరైనా చెడుఅలవాట్లకు బానిసలైతే సంబంధిత అధికారుల దృష్టికి ఖచ్చితంగా తీసుకువెళ్లాలన్నారు.

డిసిపి రవీందర్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు తీసుకోవడం కానీ, వాటిని రవాణా చేయడం కానీ నేరమని, అలాంటి వారిపై ఉక్కు పాదం మోపుతామని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమాధికారి హైమావతి, మామునుర్ ఏసిపి తిరుపతి రావు, టాస్కోఫ్ర్స్ సి ఐ రాజు, జ్యోతిభా పూలే పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది,ఇతర అధికారులు పాల్గొన్నారు.

రిపోర్టర్ నాగరాజు కు 5000 రూపాయలు నగదు, బియ్యం అందజేసిన టీజేయు జిల్లా అధ్యక్షుడు షానూర్

ప్రజా స్వేచ్ఛ- ,ఆలేరు ఆర్సీ 26 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుక్కపురం గ్రామానికి చెందిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆత్మకూరు(ఎం)మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు తండ్రి గడ్డం మురళి దశదినకర్మ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా మరియు జిల్లా కమిటీ సభ్యులతో కలిసి వెళ్లారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ మరియు జిల్లా కమిటీ చేతులమీదుగా రిపోర్టర్ నాగరాజుకు 5000 రూపాయలు నగదు మరియు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టులకు ఏ ఒక్కరికి ఆపద వచ్చినా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు,జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్ ,జిల్లా సహాయ కార్యదర్శి నోముల రవీందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్, షేక్ అజీజ్ ,మండల కార్యదర్శి మేడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హేమహుడు-ఛత్రపతి-సాహుమహారాజ్ గారు 26-1874లో జన్మించాడు...

ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్

మహారాష్ట్రలోని కొల్హాపూర్ సంస్థానంలో మొట్టమొదట ఘణతంత్ర ప్రజాస్వామిక వ్యవస్థకు, ప్రాతినిధ్య భాగస్వామ్యానికి చట్టం చేసి పునాదులు వేసిన మహామహుడు-ఛత్రపతి-సాహుమహారాజ్ గారు 26-1874లో జన్మించాడు... జులై 26 1902లోనే మొట్టమొదటి సారిగా ఈ దేశ ప్రజలకు 50% రిజర్వేషన్ లు అమలు చేసి భారత సామాజిక చరిత్రలో చరిత్రను సృష్టించాడు... మనువాద బ్రాహ్మన రాజ్యాంగం మనుస్మృతి మన ప్రజలకు విద్యా , ఉద్యోగ మరియు అధికారంలొ భాగస్వామ్యం నిరాకరించింది... కాని ఛత్రపతి సాహుమహారాజ్ గారు మాత్రం తన కొల్హాపూర్ సంస్థానంలో అన్ని పీడిత కులాలకు తమతమ జనాభా దామాషా ప్రకారం విద్యా,ఉద్యోగ మరియు అధికారంలో భాగస్వామ్యం వుండాలని తాపత్రయ పడీ బ్రాహ్మణులు మనకు ప్రాతినిధ్య భాగస్వామ్యాన్ని ఎంత వ్యతిరేకించిన వినకుండా పీడిత కులాల ప్రజలకు, మత మైనారిటీలకు..రిజర్వేషన్ లు కలిపించాడు.. జూన్ 26 తన జన్మదినం.. జులై 26 రిజర్వేషన్ డే.. ఇపుడు ఈదేశంలో పాలకవర్గం బాపన్లు సాహుమహారాజ్ డా:బి.ర్.అంబేద్కర్ లు ఈ దేశప్రజలకు ఇచ్చిన ప్రాతినిధ్యపు భాగస్వామ్యం (రిజర్వేషన్‌లు)ను ఊడబీకే కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్నారు..ప్రాతినిధ్యపు భాగస్వామ్యానికి వేదికలుగా వున్న పబ్లిక్ రంగంలోని సంస్థలు అన్ని సంతలో కూరగాయలు అమ్మినట్లు అమ్ముతూ మహానీయుల ఆశయాలకు తూట్లు పొడుస్తూ..దేశప్రజల నుండి వ్యతిరేకత రాకుండా మతం మత్తులో మనప్రజలను ముంచుతూ, Issue ను Non Issue >– Non Issue ను గా మార్చుకుంటూ ప్రజలను దారి మళ్ళిస్తూ మంటకాగుతున్నారు... మహానీయుల ఆశయాల పునరుజ్జీవనం కొరకై ఉద్యమించుదాం...జై మూలనివాసి !!!

తరిగొప్పుల మహేందర్ తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రిటైర్డ్ జడ్జి

తొర్రూరు పెద్ద చెరువు కబ్జా.

-అదనపు కలెక్టర్ లేనిన్ వస్తల్ టోపో కు మెమోరాండం అందజేత.

ప్రజా స్వేచ్ఛ- న్యూస్ మహబూబాబాద్...

నిజం కాలం నాటి ఎంతో చరిత్ర కలిగినటువంటి తొర్రూరు పెద్ద చెరువు రోజు రోజుకు కబ్జాకు గురవుతుందని తక్షణమే డిజిటల్ సర్వే చేయాలని కోరుతూ అదనపు కలెక్టర్ లెనిన్ వస్థాల్ టోపో కి ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సురేష్ బాబు మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొంతమంది కబ్జాదారులు అప్పట్లో అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమంగా ప్లాట్లు చేసుకొని వాటిని అమ్ముకొని ఇండ్లు నిర్మించుకున్నారు అని చెరువులో ఇండ్లు కట్టుకున్న ఇండ్లకు కూడా ఇంటి నెంబర్లు ఇవ్వడం అనేది అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు. వేరే సర్వే నెంబర్లను చెరువు శిఖం భూమికి అటాచ్ చేస్తూ అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని అన్నారు. అధికార యంత్రంగం మరియు ఎమ్మెల్యే తక్షణమే దీనిపై స్పందించి చెరువు భూములను కాపాడాలని ద్వారా డిజిటల్ సర్వే చేసి అన్యాక్రాంతానికి గురైన భూములను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శరత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపి ఆద్వర్యంలో పాఠశాలల బంద్

ప్రజా స్వేచ్ఛ- న్యూస్/తొర్రూర్

రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని ఈరోజు ఏబీవిపి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ కు పిలుపు ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా ఈ రోజు తొర్రూరు పట్టణంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలను బంద్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగధారి సిద్దు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు విద్యారంగం పై సవతి తల్లి ప్రేమ చూపెడుతూ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు ప్రారంభం అయి పది నుంచి పదిహేను రోజులు పూర్తయిన ఇంత వరకూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించక పోవడం సిగ్గు చేటని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌళిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని తెలిపారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో లక్కలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తూ విద్యా వ్యాపారాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ విద్యాసంస్థలకు తొత్తులుగా మారి పరోక్షంగా వారికి సహకరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ పేదలకు ఉచిత విద్య అందకుండా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ నిబంధనల కు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో బుక్స్, స్టేషనరీ, యూనిఫాం, షూస్ పేర్లతో చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలి అని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌళిక సదుపాయాలు కల్పించాలని, మెగా డీఎస్సీ ద్వారా 25వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేదల కోసం 25సీట్లు కేటాయించాలని, ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈవో పోస్టు భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్, స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మనోజ్, సాయి, రిత్విక్, రవి, సంతోష్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

దేవతగుడి కడపగా కాకతీయ శాసనం




ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ 26 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సోమేశ్వరాలయ ప్రాంగణంలోని చండికాంబ గుడి ద్వారబంధం కింద కడపగా 'శ్రీమతు కాకతీయ గణపతిదేవ మహారాజులు' అని రాసి ఉన్న శాసన ఫలకాన్ని పెట్టారు. ఇటీవల దేవాలయం పునరుద్ధరణ సమయంలోకూడా ఈ శాసనాన్ని గమనించి తీసివుండాల్సింది. ఇంకా దేవాలయంలో ఇలాంటి శాసనాలు, విగ్రహాలు నిరాదరణకు గురైనాయోనని. ఎందుకిట్లా జరిగిందని హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి కుండె గణేశ్ తన ఆవేదనను వ్యక్తం చేసాడు. ఇప్పటికైన ఆలయ అధికారులు పట్టించుకోని ఇలాంటి విలువైన శాసనాలు, విగ్రహాలను వెంటనే ఆలయ మ్యుజియంలో భద్ర పరచాలని అన్నారు.

నూతన ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో 15 వ ఆర్థిక సంఘం నిధుల నుండి ఒక కోటి యాభై లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం భువనగిరిశాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభం చేశారు మండల ప్రజలకుఅందుబాటులో ఉండే విధంగా ఈ ఆసుపత్రిని నిర్మించి పేద ప్రజలకు అందరికీ వైద్యం అందుబాటులో ఉండే విధంగా ఈ ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించినట్లు ఆయనతెలియజేశారు. అంతేకాకుండా ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని సూచించారు. అదేవిధంగా పొద్దుటూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని వలిగొండ లో యాదాద్రి కో-ఆపరేటివ్ ప్రైవేట్ సొసైటీ లిమిటెడ్ బ్యాంకునుప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఎంపీపీ రమేష్ రాజు జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నరసింహ వలిగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి టౌన్ అధ్యక్షులు కంకల కిష్టయ్య కాసుల వెంకన్న బత్తిని సహదేవ్ ఎమ్మె లింగస్వామి వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పన కోసం

ఎబివిపి ఆధ్వర్యంలో పాఠశాలలు బంద్

ప్రజా స్వేచ్ఛ- ,ఆలేరు ఆర్సీ :

అఖిల భారత విద్యార్థి పరిషత్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రంలో విద్యాసంస్థలు తెరిచి నేటికీ 15 రోజులు గడుస్తున్నా విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేయకపోవడం వారికి మౌలిక వసతులు ఏర్పాటు చేయకపోవడం ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేయకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందిగా అఖిల భారత విద్యార్థి పరిషత్ తరపున బుధవారం రోజు పాఠశాలలు బంద్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ మండల అధ్యక్షులు బండారు సాయి కృష్ణ, లోడి మణికంఠ, వనం మధు, కోరే దుర్గరాజు, లోడి మహేష్, కోరే హరీష్, సూర్య ప్రకాష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థల కొమ్ముగాస్తున్న

యాదాద్రి జిల్లా విద్యాశాఖ అధికారులు

-పల్లగొర్ల మోదీరాందేవ్

ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని పవిత్రాత్మ ప్రవేట్ స్కూలుకు సంబంధించిన పుస్తకాలు ఏదేచ్ఛగా అమ్ముతుంటే విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం నాయకులు పుస్తకాలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని ఫోన్ చేసి చెప్పిన మాకు సంబంధం లేదు అని చెప్పిన యాదాద్రి డీఈవో నారాయణరెడ్డి ఎం ఈ ఓ శ్రీధర్ జిల్లాలో పూర్తిగా విఫలం అయిపోయిన విద్యావ్యవస్థ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ జిల్లాలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యంఅయిపోయింది పిల్లల ప్రాణాలతో చెలగాటలాడుతున్న డి ఈ వో నారాయణరెడ్డి పుస్తకాలు పట్టుకొని రూములు చూపించిన పట్టించుకోని డి ఈ వో అది పోంగా మాకు సంబంధం లేదు అని బెదిరిస్తున్న డీఈవో నారాయణరెడ్డి జిల్లాలో విద్యా వ్యవస్థ అసమర్థత వల్ల ప్రైవేటు స్కూలు ఇష్టానుసారంగా బస్ ఫీజ్ అని బుక్ ఫీజ్ అని డొనేషన్ ఫీజ్ యూనిఫామ్ ఫీజ్ అని విద్యార్థుల రక్తం తాగుతున్న దున్నపోతు మీద వర్షం కురిసినట్లుగా నిద్రపోయిన యాదాద్రి జిల్లా విద్యా వ్యవస్థ ఆఫీసర్ల నిర్లక్ష్యం వల్ల గత 2 సంవత్సరాల వ్యవధిలో 5 విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు ఎంతో మంది తల్లిదండ్రులు ఫీజు కట్టలేక ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి జిల్లాలో ఉన్నది ప్రవేట్ విద్యాసంస్థలకు కొమ్ముగాస్తున్న యాదాద్రి జిల్లా విద్యావ్యవస్థ ప్రభుత్వం మీద తిరగబడాలని డి ఈ వో దృష్టికి వచ్చిన సమస్యలుపరిష్కరించడం లేదు గవర్నమెంట్ ను బదనం చేయాలని చూస్తున్న యాదాద్రి డీఈవో మీద చర్యలు తీసుకోవాలి ప్రభుత్వం వెంటనే స్పందించి ఇలాంటి అధికారి వ్యవస్థను తొలగించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. విద్యార్థి తల్లిదండ్రులు ఎస్టి,ఎస్సి,బిసి సంఘాలు ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు సల్ల మనీల్,లింగస్వామి, సరిత,మహేందర్, భాస్కర్,విజయ్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని వీపి సింగ్ గారి జయంతి సందర్భంగా రాష్ట్ర బీసీ సంఘం చే ఘన నివాళులు

ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్

బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు కోడూరి చంద్రయ్య గారు మరియు కుమ్మర సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు మాజీ న్యాయమూర్తి తరిగొప్పుల మహేందర్ గారు మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రిగా 1992లో కేంద్ర ప్రభుత్వం ద్వారా బీసీ కులాల వారికి విద్య ఉద్యోగాల్లో 27% రిజర్వేషన్ కల్పించడానికి తన ప్రధానమంత్రి పదవిని తృణపాయంగా వదిలి బీసీ కులాల వారికి ఈ రిజర్వేషన్ లు కల్పించిన బీసీ కులాల రిజర్వేషన్ ల పితామహుడు క్షత్రియ కులస్తుడు బీసీల ఆశాజ్యోతి గౌరవనీయులు కీర్తిశేషులు శ్రీ విపి సింగ్ మాజీ ప్రధాని మంత్రి గారికి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోనూ వివిధ రాష్ట్రాల్లోనూ గౌరవనీయులు వీపీ సింగ్ గారి జయంతి వర్ధంతి వేడుకలు ప్రతి ఏటా అన్ని బీసీ సంఘాల వారు నిర్వహించవలసిన విజ్ఞత బాధ్యత అందరిపై ఉన్నది. బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణా రాష్ట్ర కమిటీ తరపున గౌరవనీయులు పి పి సింఘ్ గారికి ఘన నివాళులు అర్పిస్తున్నాము అని అన్నారు తిన్న రేవును బీసీ కులాల విద్యావంతులు ఉద్యోగస్తులు మరువ కూడదని మనవి చేస్తున్నామమన్నారు ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కె ఏ నరసింహులు గారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్లు కడార్ల నరసయ్య గారు మంచిర్యాల జిల్లా బీసీ కేయుపిఎస్ కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ గారు మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు అయిలవేణి రవి గారు మున్నూరు కాపు సంఘం యువ నాయకుడు దాసరి శ్రీనివాస్ గారు మండల గౌడ సంఘం అధ్యక్షుడు మూల భాస్కర్ గౌడ్ గారు మేదరి మహేంద్ర కుల సంఘం జన్నారం మండలం నాయకుడు కోడి జట్టు రాజయ్య గారు పిల్లి మల్లయ్య గారు పొనకల్ మాజీ ఉపసర్పంచ్ మంచిర్యాల జిల్లా బీసీ కేయుపిఎస్ కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ గారు తదితరులు పాల్గొన్నారు

తరిగొప్పుల మహేందర్ తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రిటైర్డ్ జడ్జి

యాంటీ డ్రగ్ డే

-ఎస్సై గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

SAY NO TO DRUGS

ప్రజా స్వేచ్ఛ-/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా : తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా ఎస్సై బైరెడ్డి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల రమేష్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దు అని మాట్లాడారు మాదక ద్రవ్యాలు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎస్సై బైరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ యువత మత్తులో ఊగిపోతుందని, యువత అంతా కూడా మత్తు వీడి వారి జీవిత విధానాన్ని ఒకసారి జ్ఞాపకం చేసుకోవాలని, కన్న తల్లిదండ్రులకు అవమానం దేవద్దని, మీ వలన అనేకులు ఇబ్బందులకు గురి కావద్దని, ఎస్సై యువతకు సందేశాన్ని అందించారు.మాదక ద్రవ్యాల దుర్వినియోగం డ్రగ్స్ వాడటం వలన వచ్చే వ్యాధులు అనర్ధాలను వివరించారు. డ్రగ్స్ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, విద్యార్థులందరూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని డ్రగ్స్ రహిత మండలంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో,ఎంపీడీవో కళాశాల ప్రిన్సిపాల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల రమేష్, ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్ యూత్ కాంగ్రెస్ నాయకులు నాగుల్ మీరా, కాలేజీ విద్యార్థులు పోలీస్ శాఖ వారు తదితరులు పాల్గొన్నారు.

మన దేశం కోసమే మన దేహం వుంది

– జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి రైల్వే స్టేషన్ వరకు. ర్యాలీ నిర్వహణ చెపట్టారు. వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, బాల బాలికలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, దివ్యాంగులు తోచేపట్టిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా పోస్ట్ ఆఫీస్ సెంటర్లో డ్రగ్ దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం కొత్తగూడెం రైల్వే స్టేషన్ నందు ఏర్పాటుచేసిన సభలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లా అతిపెద్ద జిల్లా అని, ఇంత పెద్ద సంఖ్యలో దివ్యాంగులు, వ్రయోవృద్ధులు మరియు యువత ఇంత ఎండలో ర్యాలీలో పాల్గొనడం స్ఫూర్తి కలిగించిందని తెలిపారు. యువత దివ్యాంగులను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంతో డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తరుణంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత, విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలో సభ్యులుగా చేరి, డ్రగ్స్ సోల్జర్స్ గా మారాలని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పట్టణాలు, మండలాల్లోని పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు వారం రోజుల పాటు విస్తృత స్థాయి లో అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన దేహం ఉన్నది మన దేశం కోసమని మాదకద్రవ్యాలు సేవించి దేహాన్ని పాడు చేసుకోవద్దని కోరారు.అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు రవాణా అరికట్టడంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అగ్రస్థానంలో ఉందని తెలిపారు.ఎవరైనా మాదకద్రవ్యాలు అక్రమ రవాణా లేదా సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ర్యాలీని విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రెహమాన్, ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య,జిల్లా సంక్షేమ అధికారిణి విజేత, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ స్వామి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, జిల్లా అధికారులు,పోలీస్ సిబ్బంది, దివ్యాంగులు, వయోవృతులు, ట్రాన్స్ జెండర్స్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు మరియు విద్యార్థులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్.

ప్రజా స్వేచ్ఛ- /భద్రాద్రి ప్రతినిధి ఈరోజు కొత్తగూడెం లోని ఇల్లందు గెస్ట్ హౌస్ లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరావు ని కలిసి మొక్కను అందజేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

పిల్లలకు చదువుతోపాటు వ్యాయామం కూడా అవసరమే

-అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్

ఖమ్మం జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సమావేశం
FIT INDIA

ప్రజా స్వేచ్ఛ-/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : పిల్లలు మంచి పౌరులుగా ఎదగడానికి చదువుతోపాటు వ్యాయామం కూడా ఎంతో అవసరమని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో వ్యాయమ విద్య ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన ఒకరోజు అవగాహనా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు వ్యాయామం ఎంతో అవసరమన్నారు. పిల్లలకు వ్యాయామం క్రీడల వల్ల లభిస్తుందన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు క్రీడలపై ఆసక్తి కలిగేలా సౌకర్యాలతో పాటు, వ్యాయామ ఉపాధ్యాయుల నియామకం చేసిందన్నారు. పిల్లలను తీర్చిదిద్దడంలో వ్యాయామ ఉపాధ్యాయులు పునాది లాంటి వారన్నారు. పిల్లల్లో దాగివున్న ప్రతిభను గుర్తించి వెలికి తీయాలన్నారు. ఒక్కో విద్యార్థికి ఒక్కో క్రీడపై ఆసక్తి ఉంటుందని, విద్యార్థుల ఆసక్తిని గుర్తెరిగి, ఆయా క్రీడల్లో వారిని ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థుల్లో సామర్ధ్యం గుర్తించి, వారిని తీర్చిదిద్దితే, భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదుగుతారన్నారు. ఇట్టి బాధ్యతని వ్యాయామ ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. ఉదయం నుండి ఆరు, ఏడు గంటలపాటు చదువు చెప్పుతారని, ఒక్క అర గంట మైదానానికి తీసుకొస్తే, వారు మానసిక ఉల్లాసం పొందుతారని, చదివింది గ్రహించగలుగుతారని ఆయన తెలిపారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో ఆధునిక సౌకర్యాలతో అధునాతన మినీ స్టేడియంల నిర్మాణం చేసినట్లు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వీటిని అందుబాటులో ఉంచినట్లు, మినీ స్టేడియాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ దిశగా ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేయాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏవైనా సందేహాలుంటే క్రీడా శిక్షకులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో పోటీల్లో 1, 2, 3 స్థానాల్లో ఖమ్మం జిల్లా విద్యార్థులను నిలపాలని, దీనికి జిల్లా యంత్రాంగం నుండి పూర్తి సహకారం అందిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు.అవగాహన కార్యక్రమంలో జిల్లాకు చెందిన క్రీడా శిక్షకులు వ్యాయామ ఉపాధ్యాయులకు వ్యాయామం, క్రీడలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఇ. సోమశేఖరశర్మ, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, కోచ్ మూర్తి,ఎం.డి. గౌస్, అధికారులు,వ్యాయామ ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

నూతన పిఆర్సి లో కనీస వేతనం రూ.26,000/- లుగా నిర్ణయించాలి

-కలెక్టరేట్ వద్ద మున్సిపల్ కార్మికుల ధర్నా

-సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు,

-యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొమ్ము దేవేందర్, కాంపెల్లి శ్రీనివాస్ డిమాండ్.

CITU
మహబూబాబాద్ జిల్లా

ప్రజా స్వేచ్ఛ- /మహబూబాబాద్ మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో మహబూబాబాద్ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు , తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొమ్ము దేవేందర్, కాంపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీలలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్, ఎస్ఎంఆర్. ఫిక్స్ పే తదితర పద్ధతుల్లో ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారు. పట్టణాలలో, నగరాలలో ప్రజల ఆరోగ్యం పట్ల నిరంతరం శ్రమిస్తున్నా మున్సిపల్ సిబ్బంది అడుగడుగునా వివక్షతకు గురౌతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించబోయే 2వ పిఆర్సిలో కనీస వేతనం రూ. 26,000/-లుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. జీఓఆర్టి నెం.60, 63 లలో నిర్ణయించిన విధంగా కేటగిరీల వారీ వేతనాలను అమలు చేయాలన్నారు. జీఓఆర్టి నెం. 1037లో ప్రతిపాదించిన మున్సిపాల్టీలలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పజెప్పాలనే నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి. ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్-పే కార్మికులను పర్మినెంట్ చేయాలని అన్నారు.ఆంధ్రప్రదేశ్లో మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్నట్లుగానే తెలంగాణాలో కూడా రూ. 21,000/-ల వేతనం చెల్లించాలి, కొత్తగా నియమించుకున్న కార్మికులకు పాత కార్మికులతో సమానంగా వేతనాలు చెల్లించాలన్నారు. ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు రూ. 25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని, దహన సంస్కారాలకు రూ. 30,000/-లు ఇవ్వాలన్నారు. వయస్సు మీరిన, అనారోగ్యానికి గురైన కార్మికునికి రిటైర్మెంట్ బెనిఫిట్ రూ. 5 లక్షలు ఇవ్వాలి. వారి కుటుంబంలోని వారసులకు అదే ఉద్యోగం కల్పించాలన్నారు. ఆదివారాలు, పండుగ సెలవులు, 8 గంటల పని దినాన్ని అమలు చేయాలి. దీన్ని వాటర్ వర్క్ కార్మికులకు కూడా వర్తింపజేయాలన్నారు. ధర్నా అనంతరం అదనపు కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కుమ్మారికుంట్ల నాగన్న, జిల్లా నాయకులు తోట శ్రీనివాస్,తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కాగితం శ్రీనివాస్, పార్నంది కృష్ణ, ఆకారపు విజయ్, ఆవుల వెంకన్న, ధారా వెంగళరావు, ఇమ్మడి పద్మ, పుచ్చకాయల లక్ష్మి, చెడుపాక అచ్చమ్మ,, రామస్వామి, మురళి తొర్రూరు మున్సిపల్ నాయకులు వెంకట రామ నరసయ్య, శంకర్, యాకయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మునిసిపాలిటీల అభివృద్ధి పై అధికారులతో సమీక్ష

-జిల్లాలోని మునిసిపాలిటీ ల అభివృద్ధికి అధికారులు నిబద్ధతో పనిచేయాలి

-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

ప్రజా స్వేచ్ఛ-/మహబూబాబాద్ బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి మునిసిపాలిటీ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని మహబూబాబాద్, డోర్నకల్, మరిపెడ, తొర్రూరు మునిసిపాలిటీ లలో నిర్వహిస్తున్న సివిల్ పనులలో పూర్తయినవి, పెండింగ్ లో ఉన్నవి ఇంకా సాంక్షన్ అయి మొదలు కాని పనులపై అధికారులు నివేదికలు ఇవ్వాలని, ఇంటి పన్నుల వసూలులో వచ్చిన నిధులను మునిసిపాలిటీ లలో వినియోగంపై వాటి యొక్క స్థితిని, గృహ నిర్మాణానికి అనుమతులపై అధికారులు పకడ్బందీగా వ్యవహరించాలని, ఆయా మున్సిపాలిటీల్లో నిధులు, ప్రభుత్వ గ్రాంట్లు, ఇత్యాది పథకాల ద్వారా అందుతున్న నిధుల వివరాలను, వాటిని ఏయే పనుల కోసం వెచ్చిస్తున్నారన్నది అడిగి తెలుసుకున్నారు. మునిసిపాలిటీ శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మునిసిపల్ అధికారులు క్రింది స్థాయి సిబ్బంది తో ఖచ్చితంగా రెండు రోజులకు ఒకసారి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని, పనుల యొక్క స్థితిగతులపై ఫీల్డ్ సూపర్వైజర్స్ తో సమావేశాలను నిర్వహించి జరుగుతున్న పనులు వేగంగా జరిగేలా పర్యవేక్షణ చేపట్టాలని, బయోమెట్రిక్ హాజరు పక్కాగా నిర్వహించాలని, మునిసిపాలిటీ లోని అన్ని విభాగాల అధికారులు సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని, క్రమశిక్షణ గా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. మునిసిపాలిటీ లలో డ్రింకింగ్ వాటర్, పారిశుధ్య ,తదితర పనులలో నిర్లక్ష్యంగా వ్యవహరించారాదని, పట్టణాలలో ప్రజలు వివిధ అనుమతులకై మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిశీలించి ఇవ్వాలని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో మునిసిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఈ.ఈలు, డి.ఈ లు ఆర్.ఐ లు,సానిటరీ ఇన్స్పెక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి చొరవతో ఈనెల 28న మెగా జాబ్ మేళా

-60 కంపెనీల తరపున కూసుమంచిలో నిర్వహణకు కసరత్తు

-5,000మందికి ఉద్యోగ కల్పన లక్ష్యం

ప్రజా స్వేచ్ఛ- ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం: ఉన్నత విద్యను అభ్యసించి కొలువులు రాక ఇబ్బంది పడుతున్న నిరుద్యోగుల పక్షాన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అండగా నిలిచారు. వారికి కొలువుల కల్పనే లక్ష్యంగా మెగా జాబ్ మేళాను నిర్వహించబోతున్నారు. గతంలో టీజీఎస్టీఈపీ చైర్మన్ కు మంత్రి లేఖ రాసి ఉద్యోగాలు కల్పించాల్సిన ఆవశ్యకతను వివరించగా.. స్పందించిన సంస్థ భారీ స్థాయిలో నిర్వహించేందుకు సన్నద్ధమైంది. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యలో జాబ్ మేళా జరగనుంది. ఈ నెల 28వ తేదీన కూసుమంచిలోని బీవీ.రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటల నుంచి ఈ మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నారు. ఇందుకోసం 60కు పైగా కంపెనీల ప్రతినిధులు హాజరై.. 5,000మందికి పైగా అభ్యర్థులను ఎంపిక చేసి ఉద్యోగాలు కల్పించనున్నారు. 7వ తరగతి నుంచి మొదలు.. 10వ తరగతి, ఇంటర్మీడియట్, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ, బీ టెక్, ఎం టెక్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ విద్యార్హత వరకు వారి స్థాయిలో తగిన కొలువులు చూపనున్నారు. 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు అర్హులని సంస్థ పేర్కొంది.

-విభిన్న రంగాల్లో... అనేక అవకాశాలు

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాలో డ్రైవర్ మొదలు.. ప్రతిష్టాత్మక కంపెనీల్లో అనేక ఉద్యోగాలు లభించనున్నాయి. ఫార్మా కంపెనీలు, ఐటీ విభాగం, మార్కెటింగ్ తదితర రంగాల్లో అభ్యర్థుల అర్హతను బట్టి ఉద్యోగాలు ఇవ్వనున్నారు. ఇంత భారీ స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహించేందుకు ఏర్పాటు జరుగుతుండడంతో.. నిరుద్యోగ అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు మంత్రి పొంగులేటి చొరవ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎర్రబెల్లి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసిన అడ్వకేట్ కందుకూరి రజినీకాంత్

ప్రజా స్వేచ్ఛ- /హన్మకొండ ప్రతినిధి

టీపీసీసీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా ఎన్నికైన సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు,మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ,వరద రాజేశ్వర్ దపతులని మర్యాద పూర్వకంగా కలిసిన అడ్వకేట్ కందుకూరి రజినీకాంత్, ఈ సందర్భంగా స్వర్ణ రాజేశ్వరరావు దంపతులు మాట్లాడుతూ లీగల్ సెల్ ని సీనియర్ న్యాయవాదులు నాయకులతో కలిసిపార్టీని బలోపేతం చేయడానికి రజినీకాంత్ కృషి చేయాలని ఇంకా ఎన్నో పదవులు అధిరోహించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన

-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/వరంగల్:

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన భీరం రాంరెడ్డి కుమారుడు భీరం రాహుల్ రెడ్డి ఇటీవల ఆత్మహత్య చేసుకొని మృతి చెందగా బుధవారం దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని రాహుల్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కొత్తపల్లి ఎల్లయ్య, ఎండి సుభాన్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. అదేవిధంగా అల్లిపురం గ్రామంలో ఆత్మహత్య చేసుకొని మరణించిన పోతుగంటి సోమేశ్వర్ ల కుటుంబ సభ్యులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం పెన్షన్ పూర్ లోని పలు కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను వర్ధన్నపేట శాసనసభ్యులు,విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు పరిశీలించారు ఎమ్మెల్యే వెంట టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేకర్ రావు, 43వ డివిజన్ అధ్యక్షుడు చింత ప్రకాశ్, బాబాభాయ్, మాచర్ల చంద్రమౌళి, అవునూరి దశరథం, శివకుమార్, తో డివిజన్, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి మత్తులో పడి యువత భవిష్యత్తు కోల్పోకండి

-గంజాయి లాంటి మత్తుపదర్ధాలకు దూరంగా ఉండాలి

-జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ఏపీఎస్

ప్రజా స్వేచ్ఛ- న్యూస్/ మహబూబాబాద్

అంతర్జాతీయ మాదకద్రవ్యల వ్యతిరేక దినం సందర్బంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో బైక్ ర్యాలీ, మరియు మానవహారం లో పాల్గొన్న లిమహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ ఈ సందర్బంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.... ప్రజల ఆరోగ్యం, ముఖ్యంగా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మత్తుపదార్థాల నియంత్రణే లక్ష్యంగా మహబూబాబాద్ జిల్లా పోలీసులు ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మత్తు దందాపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు..డ్రగ్స్, గంజాయి విక్రేతలు, సరఫరాదారుల సమాచారం సేకరించి వారిపై నిఘా పెట్టాం అన్నారు.. మాదకద్రవ్యాల వాడకంపై మహబూబాబాద్ జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని అన్నారు.డ్రగ్స్, గంజాయి కొనుగోలు చేస్తూ పట్టుబటిన వారిని అదుపులోకి తీసుకుని తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చి వారిలో మార్పు కోసం రిహాబిటేషన్ సెంటర్స్ కు పంపి వారికి కొత్త జీవితం పరిచయం చెసే ప్రయత్నంలో పోలీస్ ముందడుగు వేస్తుందాన్నారు.యువత మత్తు ఉచ్చులో చిక్కుకుని భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచిస్తున్నారు. తల్లిదండ్రులు సైతం ఇంట్లో పిల్లలపై చెడుదారుల్లో వెళ్లకుండా పర్యవేక్షించాలని అన్నారు.. డ్రగ్స్, గంజాయి, గుట్కాలాంటి మత్తుపదార్థాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న పోలీసులు మాదకద్రవ్యాల రహిత రాష్ట్ర నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని సూచించారు.. మత్తు విక్రయాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే డయిల్ 100 లేదా మీ దగ్గరిలో ఉన్న పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లో అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, డి సి ఆర్ బి వర్టికల్స్ డిఎస్పీ మోహన్, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, విజయ ప్రతాప్ గార్లు, సీఐలు, ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది, విద్యార్థులు

దళితుని దగ్గర కొన్న భూమి దళితునికే తిరిగి ఇవ్వాలి

-ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ళ పీరయ్య

ప్రజా స్వేచ్ఛ- న్యూస్ /నర్సింహులపేట

మహబూబాబాద్ జిల్లా నరసింహులపేట మండలం జయపురం గ్రామంలో ఎస్సీ కులానికి చెందిన మందుల ఉప్పలయ్య తన కుటుంబ ఆర్థిక పరిస్థితుల వలన డబల్ బెడ్ రూమ్ ల పక్కన ఉన్న తన సొంత వ్యవసాయ భూమి విస్తీర్ణం ఎ. 1.0200 గుంటలు నర్సింహులపేట గ్రామానికి చెందిన గండి అశోక్ గౌడ కి 2021 సం. లో విక్రయించి అతని పేరున రిజిస్ట్రేషన్ కూడా చేయించినాడు. సదరు గండి అశోక్ 38 గంటలకు మాత్రమే డబ్బు చెల్లించి మిగతా డబ్బులు నేటికి ఇవ్వడం లేదు.. ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చి భూమి కొలత వేయించగా ఎకరం మూడు గుంటలు తేలినది. పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టించగా పెద్దలు 5 లక్షల 50 వేల రూపాయలకు తీర్మానం చేసినారు.. నేటికి డబ్బులు ఇవ్వడం లేదు. పోలీస్ స్టేషన్లో కేసు పెట్టిన పట్టించుకోవడంలేదని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులను, జిల్లా నాయకులను సంప్రదించినాడు. బుధవారం మందుల ఉప్పలయ్య విక్రయించిన భూమిలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య , జిల్లా నాయకులు పాల్గొని గండి అశోక్ కొన్న భూమిని తాను ఇచ్చిన డబ్బు తీసుకొని మందుల ఉప్పలయ్యకు భూమి తిరిగి ఇవ్వాలని, పోలీసులు గండి అశోక్ ఫై ఎస్ సి, ఎస్ టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మందుల ఉప్పలయ్య అమ్మిన వ్యవసాయ భూమిలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రతినిధి పోలేపాక ప్రవీణ్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, ప్రచార కార్యదర్శి కందిపాటి బిక్షపతి మాదిగ, ఎంఎస్పి ప్రధాన కార్యదర్శి సంగెపొంగు శ్రీను, ఎమ్మెస్ పి ప్రధాన కార్యదర్శి పెదమాముల అంజిబాబు, సహాయ కార్యదర్శి గూగుల్ నవీన్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఈదురు సైదులు, గుండెల సరిత,రామరాజు పద్మ, భూక్య కైక,గుంటుక రేణుక, కోల చంద్రకళ, మండల రఘు, బాధితుడు మందుల ఉప్పలయ్య తో పాటు అతని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను త్వరగా పూర్తి చేయాలి

-ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి.

ప్రజా స్వేచ్ఛ-/సంగెం

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం సంగెం మండలంలోని మొండ్రాయి, నార్లవాయి, నల్లబెల్లి గ్రామాలలోని పాఠశాలలలో జరుగుతున్న అభివృద్ధి పనులలనుఅధికారులతో కలిసి పరిశీలించారు, ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మెన్ లతో మాట్లాడుతూ పాఠశాలలలో జరుగుతున్న అభివృద్ధి పనుల కొరకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి 95లక్షలు నిధులు మంజూరీ చేయించినారు అని అన్నారు అట్టి అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి అని అన్నారు. పిఆర్ ఏఈ రమేష్ ను పూర్తి చేసిన పనులను త్వరగా బిల్స్ చేయాలి అని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నల్లబెలి సుమలత నరేష్, పీఆర్ ఏఈ రమేష్,మొండ్రాయి ప్రధానోపాధ్యాయులు విజయ, నల్లబెల్లి ప్రధానోపాధ్యాయులు నరసింహ స్వామి, మడత కేశవులు, కోడూరి రజిత రమేష్ సుధాకర్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు, ఉపాధ్యాయులు నాయకులు సుధాకర్, సంపత్ , శ్రవణ్ పోల్గొన్నారు,

---

పదవీవిరమణ కార్యక్రమంలో పాల్గొన్న

-వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్

ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/వరంగల్

:మామునూర్ క్యాంప్ ప్రభుత్వ పాఠశాలలోని ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనిధి శర్మ పదవీవిరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రధానోపాధ్యాయుడు శ్రీనిధి శర్మ కు బొకే అందజేసి సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా పాఠశాలలో విద్యార్థి విద్యార్థినులను ఉన్నత విద్యను అందించారు. ఈ పాఠశాల ఎంతోమంది మేధావులను తయారు చేసిన పాఠశాల అందుకు ఒక పెద్ద ఉదాహరణ నేను, సీనియర్ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావు,క్యాంప్ కమాండెంట్ అని తెలియజేశారు. పాఠశాలకు కావలసిన వస్తువులు తమ సొంత నిధులతో పాఠశాలలో రోడ్డు, విద్యార్థుల అసెంబ్లీ కోసం రేకుల షెడ్, ఆర్వో వాటర్ ప్లాంట్ తదితర సమస్యలు నా సొంత నిధులతో పాఠశాలలను అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, 43వ డివిజన్ అధ్యక్షుడు చింత ప్రకాశ్, శివకుమార్, తో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అన్ని వర్గాలకు ఆదర్శం.

-అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చే దిశగా యువత చైతన్యం తో పని చేయాలి
- రాష్ట్రనాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి.

ప్రజా స్వేచ్ఛ /జనగామ బ్యూరో

అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చే దిశగా యువత చైతన్యం తో పని చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అన్నారు.బుధవారం జనగామ మండలం గానుపహాడ్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ తన చిన్నతనంలో సాంఘిక బహిష్కరణ మరియు అవమానాలను ఎదుర్కొన్న అతని అనుభవం కుల వ్యవస్థ యొక్క అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడాలనే లోతైన సంకల్పాన్ని అతనిలో నింపిందని,వివక్షను ఎదుర్కొన్నప్పటికీ, అతను విద్యాపరంగా రాణించాడని అన్నారు. విదేశాలలో చదువు పూర్తి చేసిన తర్వాత, 1920ల ప్రారంభంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతదేశానికి తిరిగి వచ్చారనీ ఆ సమయంలో భారతీయ సమాజాన్ని పీడిస్తున్న సామాజిక అన్యాయాలు భీమ్‌రావ్ రామ్‌జీని కుల వివక్ష నిర్మూలన మరియు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితకాల యాత్రను ప్రారంభించేలా చేశాయన్నారు. తగినంత రాజకీయ ప్రాతినిధ్యం మాత్రమే అంటరానివారి సామాజిక స్థితిని సంస్కరించగలదని బాబాసాహెబ్ అభిప్రాయపడ్డరనీతెలిపారు. తన వార్తాపత్రికలు, సామాజిక-సాంస్కృతిక వేదికలని, అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చే దిశగా ప్రతి గ్రామం లో యువత చైతన్యం తో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ దాత బండిరాజుల తిరుపతమ్మ శంకరయ్య, డాక్టర్ రాజమౌళి, సర్వల నర్సింగరావు,గానుగుపహాడ్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముక్కెర యాదగిరి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిరా,మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి,మెడ శ్రీనివాస్, అలెటి సిద్ధిరాములు, బొట్లా నర్సింగరావు,మాజీ ఎంపిటిసి తుపాకుల రాములు, చిర్ర హన్మంత రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గా అనిల్ ముదిరాజ్,ఉప సర్పంచ్ రెడ్డబోయిన రవీందర్, గొలుసుల దుర్గేష్, మచ్చ ప్రవీణ్, మొర్తల ప్రభాకర్,మాజీ సర్పంచ్ తాటి లక్ష్మీనారాయణ, మాజీ ఉపసర్పంచ్ కూకట్ల ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు బబ్బూరి సంతోష్, చిటకోడూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిక్కుడు వెంకటేష్, ఎదునూరీ రవీందర్, మిద్దేపాక సిద్దులు,యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మారబోయిన ప్రకాష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దడిగ సంపత్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రెడ్డబోయిన నరసయ్య,బండ సిద్ధప్ప,గట్టయ్య,రెడ్డబోయిన మధు,రెడ్డబోయిన శంకరయ్య, బొంగోని యాదగిరి,ఇరుగు వినయ్ ఏదునూరి సిద్ధులు, గుర్రం నరసయ్య,గుర్రం శివాజీ, రాజు,రమేష్,సంపత్,సందీప్ అరవింద ్,మల్లయ్య, ఎల్లయ్య, గట్టయ్య, పర్వతాలు, ఉల్లెంగుల మధు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా, ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలి

పిల్లలందరూ మత్తుకు దూరంగా ఉండాలి
-మత్తు పదార్థాల వాడకం, క్రయవిక్రయాల సమాచారం అందించుటకు టోల్ ఫ్రీ నంబర్ - 14446 లో సంప్రదించాలి
-మత్తు పదార్థాల వాడకం, క్రయవిక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు
-అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం
-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

ప్రజా స్వేచ్ఛ/ జనగామ బ్యూరో

జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా, ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు, అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక నెహ్రూ పార్క్ వద్ద గల కామాక్షి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీలు అంకిత్ కుమార్ శంఖ్వార్, భీం శర్మ, నర్సయ్యలు, డీడబ్ల్యూఓ జయంతి, డీఈఓ రాము, డీఎంహెచ్ఓ హరీష్ రాజ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 26 న మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటున్న వేళ వాటిని అరికట్టడానికి ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసైతే సమాజానికి చాలా ప్రమాదమని, ప్రధానంగా ఈ మాదకద్రవ్యాలు మనిషి యొక్క ఆలోచనా పరిజ్ఞానం, ఆలోచించే విధానం తగ్గిపోతాయని, దీంతో వ్యక్తి యొక్క ఆలోచనా పరిపక్వతను, సామర్థ్యాన్ని హరించేస్తాయని పేర్కొన్నారు. అలాగే అతిగా మొబైల్ ఫోన్ వాడకం కూడా విద్యార్థుల ఏకాగ్రతను నశింపజేస్తుందని, దేశంలో మొత్తం నాలుగు కోట్ల మంది ఈ మత్తుకు బానిస అయ్యారని తెలిపారు. అదే విధంగా మద్యపానం, ధూమపానం కూడా దీని కిందకు వస్తాయని, జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరూ కూడా ఇలాంటి బానిసత్వం నుంచి బయటకు రావాలని సూచించారు. ఇందుకోసం మనందరం సమిష్టిగా కృషి చేయాలని, ఎవరైనా ఈ మత్తు పదార్థాలను ఉపయోగించిన, క్రయవిక్రయాలు చేసినా తమ దృష్టికి తీసుకురావాలని, అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించార. అలాగే దీనిపై సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషికంతో పాటు సత్కరిస్తామని తెలిపారు. మాదకద్రవ్యాల వాడకం అనేది చాలా తీవ్రమైన సమస్యని, ఇది ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాలకు కూడా విస్తరించిందని, గ్రామీణ యువకులు ఈ మత్తు పదార్థాలకు బానిస అవ్వకూడదని, సినిమాల్లో చూపించిన విధంగా చెడును అనుకరించొద్దని, మంచిని మాత్రమే తెలుసుకోవాలని అన్నారు. మత్తుకు పిల్లలందరూ దూరంగా ఉండాలని కోరారు. అలాగే జిల్లాలో చాలా చోట్లలో ధూమపానం ఎక్కువగా ఉందని, దీని వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, పొగాకు క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని, ఇలాంటి చెడు అలవాట్లకు అందరూ దూరంగా ఉండాలని, దీనికి అందరూ సమన్వయంతో కృషి చేయాలని కోరారు.

అధికారులకు సూచించారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనకు అందరం ప్రతిజ్ఞ చేయాలని, జిల్లాలో మత్తు పదార్థాల నిషేధానికి కృషి చేయాలని, ప్రతి బడిలో వారంలో ఒకరోజు విద్యార్థుల బ్యాగ్ లను తనిఖీ చేయాలని, గుట్కా, గంజాయి, మద్యపానం, బెట్టింగ్, పేకాట ఇవన్నీ కూడా దీని కిందికి వస్తాయని, పిల్లల పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లల్లో ఏమైనా మార్పు కనిపిస్తే వారిని గుర్తించి కౌన్సెలింగ్ ఇవ్వాలని తెలిపారు. అనంతరం ఈ నేపథ్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు జిల్లా కలెక్టర్, డీసీపీ, ఏసీపీలు, ఇతర అధికారులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అదే విధంగా సెల్ఫీ పాయింట్, సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా మాదకద్రవ్యాల నిషేధానికి మిషన్ పరివర్తన కింద పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అంతకుముందు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, డీసీపీ, ఏసీపీలు, ఇతర అధికారులు మిషన్ పరివర్తన కింద స్థానిక చౌరస్తా నుంచి నెహ్రూ పార్క్ వరకు మానవహారం ఏర్పాటు చేసి, కామాక్షి ఫంక్షన్ హాల్ కు అవగాహన ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్‌లిజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ ప్రభావతి, రిసోర్స్ పర్సన్ డా. సిద్ధా రెడ్డి, ఎఫ్ఆర్వో, కమ్యూనిటీ మొబిలైజర్, సీడీపీఓలు, ఎస్ఐలు, సీఐలు, సఖి సిబ్బంది, ఆశాలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

-అంగన్వాడీ కేంద్రం పర్యవేక్షణ.
-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

ప్రజా స్వేచ్ఛ/జనగామ బ్యూరో.

బుధవారం నాడు, జిల్లాలోని శామీర్పేట్ గ్రామంలోని రెండవ అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కేంద్రంలో పిల్లలకు అందించే ఆహారాన్ని పరిశీలించి, చిన్నారులకు అందించే ఆహారం పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ నాణ్యమైన కూరగాయలు, ఆకుకూరలతో శుచిరుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అలాగే వంట పాత్రలను తనిఖీ చేసి, కేంద్రంలోనూ, ఆహారం వండే వంట పాత్రల విషయంలో పరిశుభ్రతను పాటించాలని పేర్కొన్నారు. కేంద్రానికి వచ్చిన గుడ్ల నాణ్యతను పర్యవేక్షించి, కొలత ప్రకారంగా గుడ్లు ఉండే విధంగా సరిచూసుకోవాలని, ప్రతిరోజూ గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు సక్రమంగా అందించాలని అన్నారు. కేంద్రంలోని బలహీనంగా ఉన్న పిల్లల బరువు, ఎత్తు కొలతలను పరిశీలించి, ప్రతి వారం చిన్నారుల బరువు కొలతలను ఎంతో జాగ్రత్తగా సరైన విధంగా నిర్వహించాలని, ఆ వివరాలను ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. అదే విధంగా సీడీపీఓలు, సూపర్వైజర్ లు ఈ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలని, అలాగే పిల్లల బరువు, ఎత్తు కొలతలు వంద శాతం ఉండే విధంగా చూడాలని సూచించారు. అదే విధంగా బలహీనంగా ఉన్న చిన్నారుల తల్లులతో మాట్లాడి, వారికి తగిన సూచనలు చేశారు. కేంద్రంలో అందించే ఆహారంతో పాటు ఎక్కువ సార్లు ఆహారాన్ని తీసుకోవాలని ఆరోగ్య లక్ష్మీ తల్లులకు సూచించారు. బలహీనంగా ఉన్న చిన్నారులకు ఆశాలు, అంగన్వాడీలు బలమైన ఆహారాన్ని అందించి, తగిన విధంగా వారిని ఆసుపత్రిలో చూపించాలని తెలిపారు. ఈ పర్యవేక్షణలో ఆయన వెంట డీడబ్ల్యూఓ జయంతి, సీడీపీఓ రమాదేవి, అంగన్వాడీ టీచర్ స్వరూప, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భర్త ప్రోత్సాహంతో ప్రభుత్వ ఉద్యోగం

ప్రజా స్వేచ్ఛ చేర్యాల

భర్త ప్రోత్సాహం.. తల్లిదండ్రుల సహకారంతో ప్రభుత్వ ఉద్యోగాం సాధించి యువతకు ఆదర్శంగా నిలిచింది ఓ యువతి మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన సరిత గౌడ్ పేదరికం ఆత్మవిశ్వాసం ముందు నిలువదని నిరూపించింది.అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీలోనే కెమిస్ట్రీ విభాగంలో పిహెచ్ డి చేస్తూనే సరిత గౌడ్ 2024లో వెలువడిన నోటిఫికేషన్‌లో ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టీజీటీ)గా ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించింది.ఈ సందర్భంగా సరిత గౌడ్ మాట్లాడుతూ ..నిరుపేద కుటుంబంలో జన్మించి ప్రభుత్వ ఉద్యోగాం సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తన విజయం వెనుక తన భర్త డాక్టర్"బందారం వెంకటేశ్వర్లు గౌడ్, తల్లిదండ్రులు అనసూర్య సత్యనారాయణ గౌడ్ ల ప్రోత్సాహం.. అన్నదమ్ముల సహకారాన్ని మరువలేనన్నారు. ఈ మేరకు తమకు పూర్తి సహకారం అందించిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ లు కూతటి భాస్కర్, డాక్టర్ పి.మురళీధర్ రెడ్డి లు ఎంతో ప్రోత్సహించడం తోపాటు విలువైన సలహాలు, సూచనలు ఇచ్చారన్నారు. పేదరికాన్ని జయించి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక కావడం అభినందనీయమని పలువురు గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాం సాధించడంతో సరిత గౌడ్ ను పలువురు ఘనంగా సన్మానించారు. పేదరికంలో జన్మించినప్పటికి ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాం సాధించడం గొప్పవిషయమని తెలిపారు.

కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆక్రమించిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి...

-సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి......
-ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందే బీరన్న.....

ప్రజా స్వేచ్ఛ/ చేర్యాల జూన్ 26:

మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆక్రమించిన ప్రభుత్వ భూధాన్ సీలింగ్ భూములను ప్రభుత్వానికి అప్పగించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందే బీరన్న లు డిమాండ్ చేశారు. బుధవారం రోజున స్థానిక షాదీఖానాలో ప్రింట్ మీడియా ఎలక్ట్రాన్ మీడియా ప్రతినిధులతో కొంగరి వెంకట్ మావో అధ్యక్షతన ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆముదాల మల్లారెడ్డి, అందే బీరన్న గారలు మాట్లాడుతూ కొమ్మూరి ప్రతాపరెడ్డి చేర్యాల ప్రాంతంలో సాధారణ సన్నా చిన్న కారు రైతులకు భూములు అమ్ముకోవద్దు భవిష్యత్తులో అత్యధికమైన ధర పలుకుతుందని హితవు పలుకుతూనే మన చేర్యాల ప్రాంతంలో వందల ఎకరాలు భూములను రైతులకు మాయమాటలు చెప్పి తన పేరున తన కుటుంబ సభ్యుల పేరున పట్టాలు చేయించుకున్నాడని ఇందులో సుమారు 30 ఎకరాల ప్రభుత్వ సీలింగు, భూదానుభూములను సైతం తన ఆధీనంలో ఉంచుకొని రైతుల ను అదిరించి బెదిరించి మాయమాటలు చెప్పి ఈ భూములను రెవెన్యూ అధికారులను సబ్ రిజిస్టర్ అధికారులను ప్రలోభ పెట్టి రికార్డులు మార్పించి పట్టా భూములుగా మార్చుకోవడం జరిగిందని ఇందుకు ఉదాహరణగా చేర్యాల పట్టణ శివారుకు సంబంధించి 1030 సర్వే నంబర్లో 7 ఎకరాల ఒక గుంట భూధాన్ సీలింగ్ భూమిని ఆక్రమించుకున్నాడని ఆక్రమించుకోవడమే కాకుండా స్థానిక అధికారులను లోబర్చుకొని తన ఇష్టారాజ్యంగా రిజిస్ట్రేషన్ చేయించుకొని భూదాన్ సీలింగ్ భూమిని పట్టా భూమిగా మార్చుకున్న ఘనుడు కొమ్మూరి ప్రతాప రెడ్డి గారిని, అదేవిధంగా ముస్త్యాల, రేబర్తి, లద్నూరు బంజారా గ్రామాల శివారులలో భూములను ఆక్రమించాడని, మరియు చేర్యాల పట్టణంలో 984, 985, 987 సర్వే నంబర్లలో నిబంధనలను తుంగలో తొక్కి వెంచర్ చేసి ప్రజల అవసరాలకు గుడి బడి ఆటస్థలాలకు మున్సిపాలిటీకి ఏమాత్రం భూమిని వదిలిపెట్టకుండా ప్లాట్లు చేసి అమ్ముకోవడం జరిగిందని ఈ సర్వే నంబర్లలో తన పెట్రోల్ పంపు పక్కన ఖాళీగా ఉన్న భూమిని వెంటనే చేర్యాల మున్సిపాలిటీకి అప్పగించాలని ఈ భూమిని ఇతరులకు అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నాడని దీనిని చేర్యాల మున్సిపాలిటీ అధికారులు నిలుపుదల చేయాలని ఇందులో ఎలాంటి పర్మిషన్లు ఇవ్వకుండా చూడాలని అదేవిధంగా చేర్యాలకు కూత పెట్టు దూరంలో గల బీడీ కాలిని, వావిళ్ళ వంపు సమీపంలో 1030 సర్వే నంబర్లు ఏడెకరాల ఒక గుంట భూదాన్ సీలింగ్ భూమిని భూదాన్ సీలింగ్ నిబంధనలకు విరుద్ధంగా పట్టా చేయించుకొని అనుభవిస్తున్న కొమ్మురి ప్రతాపరెడ్డి ఈ భూమికి పట్టాదారుగా అర్హత లేదని, ఈ భూములను ఇతనే స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పగించాలని లేనిపక్షంలో రెవెన్యూ అధికారులు ఈ భూముల రికార్డుల నుండి ఇతని పేరును తొలగించి వెంటనే ప్రభుత్వం స్వాధీనపరుచుకోవాలని కోరడం జరిగింది లేనిపక్షంలో చేర్యాల ప్రాంత సిపిఎం పార్టీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఇతర పార్టీలను ప్రజాసంఘాలను కలుపుకొని కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆక్రమించిన భూములపై నిజనిర్ధారణ కమిటీ ద్వారా పరిశీలన చేయించి ఈ భూములను ప్రభుత్వ, ప్రజా అవసరాలకు ఉపయోగించుకునే విధంగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ టౌన్ కార్యదర్శి పోలోజ్ కుమారస్వామి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, బండ కింది అరుణ్ కుమార్, టౌన్ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు సిపిఎం టౌన్ కమిటీ మండల కమిటీ సభ్యులు ఆముదాల నర్సిరెడ్డి, ముస్త్యాల ప్రభాకర్ పోలోజు శ్రీహరి, రాళ్ల బండి భాస్కర్, బోయిని మల్లేశం, ఎర్ర బాస్ అశోక్, ఆముదాల రంజిత్ రెడ్డి, దర్శనం రమేష్, ఎన్ కనకయ్య, స్వర్గం శ్రీకాంత్, గర్నపెల్లి చంద్రం తదితరులు పాల్గొన్నారు.



www.prajaswecha.com

న్యాయ సలహా

సెక్షన్ 376 IPC - అత్యాచారానికి శిక్ష

IPC సెక్షన్ 376 ప్రకారం, సెక్షన్ 376 సబ్-సెక్షన్ (1) లేదా సెక్షన్ 376 సబ్-సెక్షన్ (2) ప్రకారం శిక్షార్హమైన నేరం ఎవరు చేసినా, మరియు అలాంటి కమిషన్ సమయంలో స్త్రీ మరణానికి కారణమయ్యే గాయాన్ని కలిగిస్తుంది. లేదా స్త్రీ నిరంతర వృక్షసంబంధమైన స్థితిలో ఉండటానికి కారణమైతే, ఇరవై సంవత్సరాల కంటే తక్కువ కాకుండాకలిన కారాగార విధించబడుతుంది, అది జీవిత ఖైదు వరకు పొడిగించబడుతుంది, అంటే ఆ వ్యక్తి యొక్క మిగిలిన సహజ జీవితంలో జైలు శిక్ష లేదా మరణంతో .

లైంగిక వేధింపులకు శిక్ష: ఎవరైనా, సబ్-సెక్షన్ (2) నిబంధనలను కలిగి ఉన్న అటువంటి కేసులకు కాకుండా, లైంగిక వేధింపులకు పాల్పడితే, ఏడేళ్ల కంటే తక్కువ కాకుండా 10 సంవత్సరాల వరకు పొడిగించబడే ఒక వివరణతో కూడిన జైలు శిక్ష విధించబడుతుంది. జరిమానా చెల్లించవలసి ఉంటుంది.

IPC సెక్షన్ 376 అత్యాచారానికి శిక్షగా ఉంది. ఇది అనేక సార్లు సవరించబడింది మరియు ప్రస్తుతం దాని అసలు స్వీయ యొక్క చాలా బలమైన వెర్షన్. నిర్భయ ఘటన తర్వాత అసలు సెక్షన్‌లో భాగం కాని వివిధ పరిస్థితులు మరియు నేరాలుఇప్పుడు చేర్చబడ్డాయి భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 376 అత్యాచారం నేరానికి పాల్పడే శిక్ష గురించి మాట్లాడుతుంది. నిర్భయ సంఘటనకు ముందు భారతీయ చట్టం అత్యాచారం యొక్క నిర్వచనంలో పురుషాంగం-యోని సంభోగం యొక్క చర్యలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంది మరియు నిర్జీవమైన వస్తువు ద్వారా యోని, నోరు, మూత్రనాళం లేదా మలద్వారంలోకి చొచ్చుకుపోయేపకాభిప్రాయం లేని చర్యలు అత్యాచారం యొక్క నిర్వచనం పరిధిలోకి రావు. ఇండియన్ పీనల్ కోడ్ కింద.

భారతీయ శిక్షాస్మృతి కింద గతంలో నేరం కాని సవరణ ద్వారా వోయూరిజం (సెక్షన్ 354C) కూడా నేరంగా ప్రవేశపెట్టబడింది. వాయ్యూరిజం అంటే చిత్రీకరించబడిన లేదా ప్రదర్శించబడిన వ్యక్తి యొక్క అనుమతి లేకుండా చిత్రాలు, చలనచిత్రాలు లేదా అలాంటి ఏదైనా మాధ్యమాన్ని రికార్డ్ చేయడం లేదా చూడటం. 2013 సవరణకు ముందు, భారతీయ శిక్షాస్మృతి ప్రకారం అత్యాచారానికి కనీస శిక్ష పేర్కొనబడలేదు, ఇది ఇప్పుడు ఏడు సంవత్సరాలు మరియు జరిమానాతో పాటు జీవిత ఖైదు వరకు పొడిగించబడుతుంది. ఇది పద్నాలుగు రిస్థితులను కూడా జోడించింది, ఇందులో అత్యాచారానికి శిక్ష పదేళ్ల కంటే తక్కువ ఉండకూడదు మరియు నిందితుడి సహజ జీవితం లేదా మరణానికి శిక్ష వరకు పొడిగించవచ్చు.

* * *

తరిగొప్పుల అమరేందర్ ప్రజాపతి
B.A LLB, LLM
హై కోర్టు న్యాయవాది - తెలంగాణ

Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492